
RNI. No: TELTEL/2023/88215

# తెలంగాణ దిశ

TELANGANA DISHA TELUGU DAILY | తెలుగు దినపత్రిక

మల్కాజిగిరి MALKAJGIRI | సంపుటి : 3 VOLUME : 3 | సంచిక : 68 ISSUE NO : 68 | ఎడిటర్ : మెరుగు చంద్రమోహన్ EDITOR : MERUGU CHANDRAMOHAN | శనివారం,ఆగస్టు,30,2025 Saturday, August,30, 2025 | పేజీలు : 8 వెల : రూ.4/- PAGES : 8 RS : 4 /-

## ఆకాశంలో అద్భుతం..

# సెప్టెంబర్ 7న 'బ్లడ్ మూన్'..

### హైదరాబాద్ నుంచీ వీక్షించే అవకాశం

- దాదాపు 82 నిమిషాల పాటు కనిపించనున్న అద్భుత దృశ్యం
- భారత్‌లోని ప్రధాన నగరాల్లో వీక్షించేందుకు అవకాశం
- హైదరాబాద్ వాసులకు కూడా కనువిందు చేయనున్న గ్రహణం

హైదరాబాద్,తెలంగాణ దిశ : ఖగోళ అద్భుతాల కోసం ఎదురుచూసేవారికి ఇది ఒక శుభవార్త. వచ్చే నెలలో ఆకాశంలో ఒక అరుదైన, కనువిందు చేసే దృశ్యం ఆవిష్కృతం కానుంది. సెప్టెంబర్ 7-8 తేదీల రాత్రి సంపూర్ణ చంద్రగ్రహణం ఏర్పడనుంది. ఈ గ్రహణం సమయంలో చంద్రుడు సాధారణం కంటే భిన్నంగా, ఎర్రటి నారింజ రంగులో ప్రకాశిస్తూ కనిపిస్తాడు. అందుకే దీనిని'బ్లడ్ మూన్' లేదా రక్త చంద్రగ్రహ ణం అని పిలుస్తారు. దాదాపు 82 నిమిషాల పాటు ఈ అద్భుత దృశ్యాన్ని వీక్షించే అవకాశం కలగనుంది. ఈ గ్రహణం ఆసియా, ఆస్ట్రేలియా, ఆఫ్రికా, ఐరోపా ఖండాల్లో స్పష్టంగా కనిపించనుంది. భారత్‌లోని ప్రజలు కూడా ఈ ఖగోళ వింతను చూసే అవకాశం ఉంది. వాతావరణం అనుకూలించి, ఆకాశం నిర్మలంగా ఉంటే హైదరాబాద్, ఢిల్లీ, ముంబై, కోల్‌కతా, పుణె, లక్నో, చండీగఢ్ వంటి ప్రధాన నగరాల నుంచి ఈ రక్త చంద్రగ్రహణాన్ని వీక్షించవచ్చు.



## జపాన్, భారత్ కలిస్తే

# అద్భుతాలే

- టోక్యోలో ఇండియా-జపాన్ ఎకనామిక్ ఫోరంలో ప్రధాని మోదీ ప్రసంగం
- ప్రపంచమంతా ఇప్పుడు భారత్ వైపే చూస్తోందన్న ప్రధాని
- త్వరలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతామని ధీమా

టోక్యో: భారతదేశం వేగంగా అభివృద్ధి చెందుతోందని, ప్రపంచ దేశాలు కేవలం మన వృద్ధిని గమనించడమే కాకుండా మనపై గట్టి నమ్మకంతో ఉన్నాయని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. త్వరలోనే భారత్ ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించబోతోందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. జపాన్ పర్యటనలో ఉన్న మోదీ... టోక్యోలో జరిగిన ఇండియా-జపాన్ ఎకనామిక్ ఫోరంలో ప్రసంగించారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ... "ప్రస్తుతం భారతదేశంలో రాజకీయ స్థిరత్వం, ఆర్థిక స్థిరత్వం, పారదర్శక విధానాలు ఉన్నాయి. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థ మనదే" అని స్పష్టం చేశారు. దేశంలో పెట్టుబడులు కేవలం పెరగడమే కాకుండా, అవి రెట్టింపు అవుతున్నాయని ఆయన వివరించారు. భారత్, జపాన్ మధ్య భాగస్వామ్యం కేవలం వ్యూహాత్మకమే కాదని, అదొక స్మార్ట్ బంధమని ప్రధాని అభివర్ణించారు. ఈ రెండు దేశాల కలయిక ఆసియా శతాబ్దంలో స్థిరత్వం, వృద్ధి, శ్రేయస్సును నిర్దేశిస్తుందని ఆయన అన్నారు.సాంకేతిక రంగంలో భారత్, జపాన్ కలిసి పనిచేసే అవకాశాలపై మోదీ ప్రత్యేకంగా ప్రస్తావించారు. "ఏఐ, సెమీకండక్టర్లు, క్వాంటం కంప్యూటింగ్, బయోటెక్, అంతరిక్ష రంగాల్లో భారత్ ఎంతో ధైర్యమైన, ప్రతిష్టాత్మకమైన కార్యక్రమాలు చేపట్టింది.



## జపాన్ పర్యటనలో ప్రధాని..

## టోక్యోలో మోదీకి

# ఘన స్వాగతం

న్యూఢిల్లీ: రెండు రోజుల పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ జపాన్ చేరుకున్నారు. టోక్యో విమానాశ్రయంలో దిగిన ప్రధానికి జపాన్ మంత్రులు, భారత అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ టోక్యోలో ల్యాండ్ అయ్యానంటూ ట్వీట్ చేశారు. 'టోక్యోలో అడుగుపెట్టాను. అభివృద్ధిలో ఇరు దేశాలు పరస్పరం సహకారంతో ముందుకు నడుస్తున్నాయి. ప్రధాని ఇషిబాతో భేటీకి ఎదురుచూస్తున్నాను. తద్వారా ఇప్పటికే ఉన్న భాగస్వామ్యాలను మరింతగా పెంచుకోవడానికి, సహకారానికి కొత్త మార్గాలను అన్వేషించడానికి అవకాశం లభిస్తుంది' అని పోస్టు చేశారు. ఏఐ, సెమీకండక్టర్లు, పెట్టుబ డులే ప్రధాన లక్ష్యంగా ప్రధాని మోదీ 29, 30 తేదీల్లో జపాన్‌లో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా భారత్- జపాన్ 15వ వార్షిక శిఖరాగ్ర సదస్సులో పాల్గొంటారు. అనంతరం పలువురు ఉన్నతస్థాయి వ్యాపారవేత్తలు, పెట్టుబడిదారులను కలుస్తారు. అనంతరం చైనాకు బయల్దేరుతారు. రెండు రోజులపాటు బీజింగ్‌లో పర్యటించనున్న మోదీ..

హైదరాబాద్,తెలంగాణ దిశ : టాలీవుడ్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా రూ.10 లక్షల విరాళాన్ని సీఎం సహాయనిధికి అందిం చారు. ఈ సందర్భంగా తన సొంత బ్యానర్ భద్రకాళి ప్రొడక్షన్స్ తరపున నిర్మాత ప్రణయ్ రెడ్డి వంగా, సందీప్ రెడ్డి వంగా పదిలక్షల చెక్కును సీఎం రేవంత్ రెడ్డికి అందజేశారు. శనివారం జూబ్లీహిల్స్ నివాసంలో సీఎం రేవంత్ రెడ్డిని కలిసి చెక్కుని అందించారు సందీప్ రెడ్డి వంగా. ప్రస్తుతం తెలంగాణ వ్యాప్తంగా ఎడతెరుపు లేని భారీ వర్షాల కారణంగా ఎంతోమంది నష్టపోయారు. అందువల్ల దర్శకుడు సందీప్ రెడ్డి ఈ సహాయం అందించినట్లు- సమాచారం.తెలుగులో అర్జున్ రెడ్డి సినిమాతో -టె-ండ్ సెట్ చేశాడు డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా. టాలీవుడ్ లో హిట్ పడగానే బాలీవుడ్ కి మకాం మార్చి అక్కడ కూడా కబీర్ సింగ్, యానిమాల్ సినిమాలతో హిందీ ప్రేక్షకులను ఫిదా చేశాడు.



## సీఎంను కలిసిన సందీప్ రెడ్డి వంగా

### పదిలక్షల చెక్కు విరాళంగా అందచేత



## రేవంత్ రెడ్డిని కలిసిన

# ఒవైసీ సోదరులు

- మిలాద్-ఉన్-నబీ వేడుకలపై సీఎంకు వినతిపత్రం అందజేత
- సెప్టెంబర్ 14న రాష్ట్రవ్యాప్తంగా జులూస్‌కు అనుమతి ఇవ్వాలని విజ్ఞప్తి

హైదరాబాద్ ,తెలంగాణ దిశ : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, ఆ పార్టీ శాసనసభాపక్ష నేత అక్బరుద్దీన్ ఒవైసీ భేటీ అయ్యారు. మర్యాద పూర్వకంగా జరిగిన ఈ సమావేశంలో, త్వరలో జరగనున్న మిలాద్-ఉన్-నబీ పర్వదినం ఏర్పాట్లకు సంబంధించి పలు కీలక విజ్ఞప్తులతో కూడిన వినతిపత్రాన్ని వారు సీఎంకు అందజేశారు. మర్కజీ మిలాద్ జులూస్ కమిటీ సభ్యులతో కలిసి సీఎంను కలిసిన ఒవైసీ సోదరులు, పండుగ సందర్భంగా ప్రభుత్వం తరపున సహకారం అందించాలని కోరారు. ముఖ్యంగా, హైదరాబాద్‌లోని ప్రాచీన మసీదులు, దర్గాలను విద్యుద్దీపాలతో అలంకరించేందుకు అవసరమైన విద్యుత్‌ను ఉచితంగా సరఫరా చేయాలని తమ వినతిపత్రంలో వారు విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా, రాష్ట్రవ్యాప్తంగా మిలాద్-ఉన్-నబీ జులూస్ (శోభాయాత్ర) శాంతియుతంగా నిర్వహించుకునేందుకు అవసరమైన అనుమతులు మంజూరు చేయాలని వారు ముఖ్యమంత్రిని కోరారు. కమిటీ సభ్యులు చేసిన విజ్ఞప్తుల పట్ల రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించినట్టు సమాచారం.



- రాష్ట్రాలు బలపడితేనే.. దేశం పటిష్టంగా ఉంటుంది
- జిఎస్టీ నష్టాలకు కేంద్రమే ప్రత్యామ్నాయం చూడాలి
- తెలంగాణ డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క డిమాండ్

## జిఎస్టీ రేట్ రేషనైలేజేషన్‌తో

# రెవెన్యూపై ప్రభావం

న్యూఢిల్లీ, :రేట్ రేషనలైజేషన్ పేరుతో రాష్ట్రాలకు రెవెన్యూ తగ్గే ప్రమాదం ఉందని డిప్యూటీ- సిఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఫెడరల్ స్ఫూర్తితో కేంద్రం వ్యవహరించాలని అన్నారు. ఢిల్లీలో జరిగిన సమావేశంలో జిఎస్టి రేషనలైజేషన్ అంశంపై సుదీర్ఘ చర్చ జరిగిందన్నారు. ఈ సందర్భంగా భట్టి మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రాల ఆర్థిక పరిస్థితులు బాగేంటేనే.. దేశం బాగుంటుందని తెలియజేశారు. రేషనలైజేషన్ ను ఆహ్వానిస్తూనే రాష్ట్రాలకు జరిగే నష్టానికి పరిహారం చెల్లించే మార్గాలను కేంద్రం ఆలోచించాలని కోరారు. సెప్టెంబర్ 3న మరోసారి ఢిల్లీలో 8 రాష్ట్రాల ఆర్థిక మంత్రులు, జిఎస్టి కౌన్సిల్ సమావేశంలో తమ డిమాండ్లు లేవనెత్తాలని కేంద్రం నిర్ణయం తీసుకోవాలని భట్టి విక్రమార్క సూచించారు. జీఎస్టీ సంస్కరణలతో తెలంగాణ రాష్ట్రానికి రూ. 7వేల కోట్లు- నష్టం వస్తుందని అంచనా ఉన్నట్లు- మంత్రి భట్టి విక్రమార్క అన్నారు. దిల్లీలో జరిగిన 'జీఎస్టీ సంస్కరణలపై ప్రతిపక్ష పార్టీ పాలిత రాష్ట్రాల సమావేశం'లో ఆయన పాల్గొన్నారు. తెలంగాణ తరఫున భట్టి విక్రమార్క హాజరుకాగా.. తమిళనాడు, కర్ణాటక, కేరళ, పశ్చిమ బెంగాల్, పంజాబ్, ఝార్ఖండ్, హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రాల ఆర్థిక మంత్రులు హాజరయ్యారు. జీఎస్టీ సంస్కరణలతో కలిగే నష్టానికి పరిహారం చెల్లించాలని ఈ సందర్భంగా మంత్రులు డిమాండ్ చేశారు. కొత్త జీఎస్టీ ప్రతిపాదనలతో మొత్తంగా రూ. 2లక్షల కోట్ల వరకు నష్టం వాటిల్లుతుందని అంచనా వేశారు. జీఎస్టీ కౌన్సిల్ భేటీలో తమ ప్రతిపాదనలు సమర్పిస్తామని చెప్పారు.



## హైదరాబాద్‌లో దంచికొడుతున్న

# వర్షం..

## స్తంభించిన జనజీవనం..


హైదరాబాద్,తెలంగాణ దిశ : నగరంలోని పలు ప్రాంతాల్లో గంట సేపటి నుంచి ఏకధాటిగా భారీ వర్షం కురుస్తోంది. హిమాయత్ నగర్, నారాయ ణగూడ, ముషీరాబాద్, ఆర్టీసీ క్రాస్ రోడ్స్, ట్యాంక్ బండ్, అంబర్ పేట్, కాచిగూడ, ఓయూ క్యాంపస్, విద్యానగర్, బంజారా హిల్స్, జూబ్లీహిల్స్, అమీర్ పేట్, పంజాగుట్ట, ఖైరతాబాద్ ప్రాంతాల్లో వర్షం పడుతోంది. భారీ వర్షం కారణంగా లోతట్టు ప్రాంతాలన్నీ జలమయం అయ్యాయి. రోడ్లన్నీ నదులను తలపిస్తున్నాయి. లకిడీకాపూల్, ఖైరతాబాద్, పంజాగుట్ట, అమీర్‌పేట్ సెక్రటేరియట్, ట్యాంక్ బండ్, తెలుగు తల్లి ఫ్లైఓవర్, ఐమాక్స్, ఎన్టీఆర్ గార్డెన్స్ మార్గంలో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కిలోమీటర్ ప్రయాణం కోసం గంటల సమయం పడుతోంది. కాగా, భారీ వర్షాల నేపథ్యంలో నగర వాసులకు వాతావరణ శాఖ కీలక హెచ్చరికలు జారీ చేసింది. అవసరం ఉంటేనే తప్ప బయటకు రావద్దని స్పష్టం చేసింది.



# తీరనున్న యూరియా

- ఫలించిన రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి - వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల వెల్లడి

హైదరాబాద్,తెలంగాణ దిశ : యూరియా కోసం ఎదురు చూస్తోన్న రైతులకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు శుభవార్త చెప్పా రు. యూరియా సరఫరా కోసం రాష్ట్ర ప్రభుత్వం చేసిన ప్రయత్నాలు ఫలిస్తున్నాయని.. ఇందులో భాగంగానే వచ్చే రెండు రోజుల్లో గద్వాల, పెద్ద పల్లి, జగిత్యాల, వరంగల్, సనత్ నగర్, జడ్చర్ల, కరీంనగర్, పందిళ్లపల్లి, గజ్వేల్, మిర్యాలగూడ, నాగిరెడ్డిపల్లికి 21,325 మెట్రిక్ టన్నుల యూరియా వస్తుందని తెలిపారు. 2025, సెప్టెంబర్ మొదటి వారంలోగా గంగవరం, దామ్ర, కరాయికల్ పోర్టుల నుంచి మరో 29,700 మెట్రిక్ టన్నుల యూరియా వస్తుంద ని చెప్పారు. పోర్టుల నుంచి ఆదిలాబాద్, జడ్చర్ల, గద్వాల, వరంగల్, మిర్యాలగూడ, పందిళ్లపల్లి, సనత్ నగర్, గజ్వేల్ ప్రాంతాలకు యూరియా చేరుకుంటుందని.. అక్కడి నుంచి డిమాండ్ పరంగా జిల్లాలకు పంపిణీ చేస్తామని తెలిపారు. గత రెండు రోజులుగా రాష్ట్రవ్యాప్తం గా భారీ వర్షం కురిసిన విషయం తెలిసిందే. ఈ వర్షానికి రాష్ట్రంలోని చాలా జిల్లాలో తీవ్రంగా పంట దెబ్బతిన్నది. ఈ క్రమంలో శక్రవారం సాయంత్ర ంలోగా పంట నష్టంపై సమగ్ర నివేదిక అందిం చాలని అధికారులను మంత్రి తుమ్మల ఆదేశిం చారు. బృందాలుగా ఏర్పడి జిల్లాలలో పర్యటించి, పంట నష్టం వివరాలను సేకరించాలని అధికారులకు సూచించారు.



# లంబాడీ, సుగాలీ, బంజారాలు ఎస్టీలు

- వారిని జాబితా నుంచి తొలగించాలని పిటిషన్
- విచారణ చేపట్టిన సుప్రీం.. కేంద్ర, రాష్ట్రాలకు నోటీసులు

న్యూఢిల్లీ, : లంబాడీ, సుగాలీ, బంజారాలను ఎస్టీ జాబితాలో నుంచి తొలగించాలంటూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు కాగా, దీనిపై సుప్రీంకోర్టు శుక్రవారం విచారణ జరిపింది. కేంద్రం, తెలంగాణ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. లంబాడీ, సుగాలీ, బంజారాలను ఎస్టీ జాబితాలో చేర్చటంపై గతంలో తెలంగాణ హైకోర్టులో తెల్లం వెంకట్రావు పిటిషన్ వేశారు. ఈ పిటిషన్‌ను హైకోర్టు తోసిపుచ్చింది. దీంతో హైకోర్టు నిర్ణయాన్ని సవాలు చేస్తూ తెల్లం వెంకట్రావు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. లంబాడీ, సుగాలీ, బంజారాలను ఎస్టీ జాబితాలో నుంచి తొలగించాలంటూ సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు.

# తెలంగాణ క్రీడా కార్యక్రమాలు దేశానికి ఆదర్శం



## - ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం

### - క్రీడా దినోత్సవం సందర్భంగా పలువురికి నగదు పురస్కారాలు

**హైదరాబాద్, ఆగస్టు 29, (తెలంగాణ దిశ)** :భారత క్రీడలకు చిరస్థాయిగా ప్రేరణ నిచ్చిన మహానుభావుడు ధ్యాన్ చంద్ స్ఫూర్తితో క్రీడా సమాజం ముందుకెళ్లాలని తెలంగాణ రాష్ట్ర క్రీడలు యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. శుక్రవారం గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన అద్భుతమైన క్రీడా ప్రతిభతో వరుసగా మూడు ఒలంపిక్స్ గోల్డ్ మెడల్ సాధించిన ధ్యాన్ చంద్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి క్రీడాకారుడు ఒలంపిక్స్ మెడల్స్ లక్ష్యంగా ముందుకెళ్లాలని



సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇస్తున్న ఉత్సాహంతో తెలంగాణలో ఒలంపిక్స్ క్రీడలు నిర్వహించడమే కాదు ఒలంపిక్స్ పతకాలు సాధించడంలో కూడా తెలంగాణ క్రీడాకారులు ముందుండాలని మంత్రి అన్నారు. నూతన క్రీడా విధానం ఇస్తున్న ప్రోత్సాహంతో క్రీడాకారులు తమ ప్రతిభను చాటి తెలంగాణ రాష్ట్రానికి వన్నె తేవాలని ఆయన కోరారు. స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో నిర్వహించనంత ఘనంగా తెలంగాణ రాష్ట్రంలో తొమ్మిది రోజుల పాటు అత్యంత ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం వేడుకలు నిర్వహించి క్రీడా స్ఫూర్తిని చాటుతున్న తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీకి జాతీయ స్థాయిలో ప్రశంసలు అందుతున్నాయని అన్నారు. ఒక ఏడాది కాలంలోనే అనేక క్రీడా కార్యక్రమాలు నిర్వహించడంతోపాటు నూతన క్రీడా విధానం ప్రకటించి క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్న రాష్ట్రంగా తెలంగాణను క్రీడా ప్రముఖులు ప్రశంసిస్తున్నారని ఆయన తెలిపారు. మరిన్ని క్రీడా కార్యక్రమాలతో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ క్రీడాభివృద్ధికి దోహదం చేస్తుందని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ క్రీడల సలహాదారులు ఏపీ జితేందర్ రెడ్డి మాట్లాడుతూ ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలోనే వినూత్నమైన విభిన్నమైన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని అన్నారు. హైదరాబాద్ లోనే కాకుండా అన్ని జిల్లా కేంద్రాల్లో క్రీడా శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమాలు జరిగాయని తెలిపారు.

#### నగదు పురస్కారాలు అందజేత

జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకొని ఇటీవల వివిధ క్రీడాంశాల్లో పతకాలు సాధించిన క్రీడాకారులకు నగదు పురస్కారాలను అందజేసి ఘనంగా సన్మానించారు. ఇందులో భాగంగా 41 మంది క్రీడాకారులకు ఒక కోటి 29 లక్షల నగదు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. వరల్డ్ ఆర్చరీ అండర్- 21 బంగారు పతకం సాధించిన చికితా తానిపర్తికి ఐదు లక్షల నగదు పురస్కారాన్ని, పవర్ లిఫ్టింగ్ క్రీడాకారిణి శృతికి ఐదు లక్షల రూపాయల నగదు పురస్కారాన్ని అందజేశారు అదే విధంగా షూటింగ్ క్రీడాకారిణి ఇషా సింగ్ కు నాలుగు లక్షల



నగదు పురస్కారాన్ని పవర్ లిఫ్టింగ్ క్రీడాకారిణి తుడి శ్రీ చందనకు 5 లక్షల నగదు పురస్కారాన్ని అందజేశారు. ఇండియన్ క్రికెట్ టీం ఫీల్డింగ్ కోచ్ టి. దిలీప్ కు 5 లక్షల రూపాయల నగదు పురస్కారాన్ని, జూలై 2025 సౌత్ కొరియా జీ చైన్ లో జరిగిన 20వ ఆసియన్ రోలర్ స్కేటింగ్ సీనియర్ ఛాంపియన్ షిప్ లో పతకాలు సాధించిన తేజేష్, కాంతి శ్రీ, శ్రియా మురళి, ఎండూరు ఆకాంక్ష, చలంచర్ల జోహిత్, జియా జయేష్ పటేల్, రక్షిత్ మురళి ఎండూరు సంచిత చౌదరి, ప్రతీక్ లకు ఒక్కొక్కరికి ఐదు లక్షల రూపాయల నగదు పురస్కారాలను అందజేశారు. జూనియర్ ఓల్డ్ కెన్యాలో జరిగిన జూనియర్ వరల్డ్ రోల్ బాల్ పోటీలో నెగ్గిన ఎం శ్రీశాంకు రూ. 5 లక్షలు, రూరల్ స్కేటింగ్ లో మాకన్ సౌరవ్ సింగ్, ఆర్ కావ్య శ్రీలకు నాలుగు లక్షల రూపాయల చొప్పున నగదు పురస్కారాలను అందజేశారు. దీంతోపాటు మోక్షిత్ రామ్ రెడ్డికి 2 లక్ష రూపాయల నగదు పురస్కారాన్ని, ఉమెన్స్ సాఫ్ట్ బాల్ ఆసియా కప్ లో పాల్గొన్న ప్రవల్లికకు రెండు లక్షలు, రోలర్ స్కేటింగ్ క్రీడాకారిణి నయన శ్రీ కి 75 వేలు, షూటింగ్ క్రీడాకారుడు లీలా ప్రసాద్ రాజుకు 75 వేలు,షూటింగ్ క్రీడాకారిని కర్ణికకు 50 వేలు, చెస్ క్రీడాకారులు శివంశికకు 50 వేలు, ఆకాశకు 75 వేల నగదు పురస్కారం అందజేశారు.

#### పారా క్రీడాకారులకు నగదు ప్రోత్సాహకాలు

ఈ జాతీయ క్రీడల్లో పారా క్రీడాకారులకు కూడా పెద్ద ఎత్తున నగదు ప్రోత్సాహకాలు అందజేశారు.పారా టైక్వాండో క్రీడాకారుడు గౌతమ్ యాదవ్ కు 5 లక్షలు, పారా త్రోబాల్ క్రీడాకారిణి భాగ్యకు రెండు లక్షలు,

పారా టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణి విజయ దీపికకు 75 వేలు, పారా టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణికి 50 వేలు, పారా టైక్వాండో క్రీడాకారుడు కె. శివకు నాలుగు లక్షలు, పారా అథ్లెటిక్స్ క్రీడాకారిణి లోకేశ్వరికి మూడు లక్షలు, పారా టైక్వాండో క్రీడాకారిణి కృష్ణవేణికి 3 లక్షలు, టైక్వాండో క్రీడాకారుడు ఎం. లింగప్పకు 25 వేలు, పారా కరాటే క్రీడాకారుడు సాయి ప్రభాత్ కు 75 వేల నగదు పురస్కారాలను మంత్రి చేతుల మీదుగా అందజేశారు

#### గురు వందనం ప్రారంభం

క్రీడాకారులకు శిక్షణ ఇస్తున్న కోచ్ లకు ఆపదలో ఆపన్న హస్తం అందించాలన్న ఉద్దేశంతో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ రూపొందించిన గురు వందనం బీమా పథకాన్ని మంత్రి ప్రారంభించారు. అదే విధంగా ఇటీవల వివిధ పథకాలు సాధించిన తెలంగాణ క్రీడాకారులను తీర్చిదిద్దిన పలువురు కోచ్ లను ఈ సందర్భంగా సన్మానించారు. పి. రామకృష్ణ కయా కింగ్, కానోయింగ్ కోచ్ ఎం. ప్రవీణ్ కుమార్, పవర్ లిఫ్టింగ్ కోచ్ నితేష్వరి దేవి, కోచ్ రవికుమార్ హ్యాండ్ బాల్ కోచ్, ఖదీర్ రోలర్ ఐస్ కేటింగ్ కోచ్, ఎం. శ్రీనివాస్ అథ్లెటిక్ కోచ్, స్కేటింగ్ కోచ్ అర్జున అవార్డు గ్రహీత అనుప్ కుమార్ యామ లను ఈ సందర్భంగా సన్మానించారు. అదే విధంగా స్పోర్ట్స్ అథారిటీ అధికారులను సిబ్బంది పలువురిని ఈ సందర్భంగా సన్మానించారు. వివిధ క్రీడా కార్యక్రమాల్లో స్పోర్ట్స్ అథారిటీ సమన్వయం సహకారం అందజేసిన ఫ్యూచర్ ఒలంపియన్స్ సంస్థను, హైదరాబాద్ రన్నర్స్ ను, సెలబ్రేషన్ మేకర్స్ సంస్థ ప్రతినిధులను క్రీడా శాఖ మంత్రి అభినందించారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అథారిటీ ఎండి డాక్టర్ సోని బాలాదేవి, తెలంగాణ ఒలంపిక్ అసోసియేషన్ కార్యదర్శి మల్లారెడ్డి, కోశాధికారి సతీష్ గౌడ్, వివిధ క్రీడా సంఘాల ప్రతినిధులు, స్పోర్ట్స్ అథారిటీ డిప్యూటీ డైరెక్టర్లు స్టేడియం అడ్మినిస్ట్రేటర్లు, కోచ్ లు సిబ్బంది, క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరితో గౌరవంగా వ్యవహరిస్తూ సమస్యలను పరిష్కరించాలి

## - జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి



**మేడ్చల్ కలెక్టరేట్, ఆగస్టు 29, (తెలంగాణ దిశ)** :మన విధి నిర్వహణలో ప్రజలకు మనం చేయ గలిగినంత సహాయం చేయాలని అందులో భాగంగానే జిల్లా స్పోర్ట్స్ అధికారి గోపాల్ రావు తన ఉద్యోగ విరమణ రోజు కూడా తన వంతుగా సైక్లింగ్ లో బాలికలు రాణించాలనే



సదుద్దేశ్యంతో వారికి సైకిళ్లు ఇప్పించాలని ఫైల్ పెట్టి అనుమతి తీసుకున్నారని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి అన్నారు. శుక్రవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సమావేశ మందిరంలో జిల్లా స్పోర్ట్స్ అధికారి గోపాల్ రావు ఉద్యోగ విరమణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ మను చౌదరి, అదనపు కలెక్టర్లు రాధికగుప్తా, విజయేందర్ రెడ్డిలతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మను చౌదరి జిల్లా స్పోర్ట్స్ అధికారి గోపాల్ రావును ఘనంగా సన్మానించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా స్పోర్ట్స్ అధికారి గోపాల్ రావు 35 సంవత్సరాల సుదీర ప్రయాణం చేసి తన కేరీర్ ను విజయవంతం చేసుకొని మిగిలిన ఉద్యోగులకు ఆదర్శంగా నిలిచారని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి ఇప్పటి వరకు దాదాపు 14 జిల్లాలలో తన సేవలను అందించారన్నారు. ప్రతి ఉద్యోగి తన సర్వీసు కాలంలో తన వద్దకు వచ్చిన ప్రతి ఒక్కరితో గౌరవంగా మాట్లాడుతూ వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని అన్నారు. మనం వెనక్కి తిరిగి చూసుకుంటే మనం సంపాదించుకున్న పేరు, మంచితనం కనపడాలని కలెక్టర్ అన్నారు.

ఉద్యోగ విరమణ అనంతరం గోపాల్ రావు తన కుటుంబానికి, తన



వ్యక్తిగతంగా సమయం కేటాయించి ఆరోగ్యంగా సంతోషంగా ఉండాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ముందుగా జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా మేజర్ ధ్యాన్ చంద్ హాకీ లెజెండ్ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి జిల్లా కలెక్టర్ పూల మాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ హరిప్రియ, డిఆర్డిఓ సాంబశివరావు, జిల్లా ఎస్ సిఅభివృద్ధి శాఖాధికారి వినోద్ కుమార్, జిల్లా మైనారిటి అధికారి కాంతమ్మ, డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ ఉమాగౌరీ, బిసి వెల్ఫేర్ అధికారి ఝాన్సీరాణి, సివిల్ సప్లై డిఎం సుగుణబాయి, అధికారి శ్రీనివాస్ రెడ్డి ఎఓ రాంమోహాన్, ఎల్ డిఎం శివప్రసాద్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కుషాయిగూడ పీఎస్ లో ఘనంగా వినాయక చవితి వేడుకలు

## - పూజలో పాల్గొన్న మల్కాజిగిరి డిసిపి పద్మజ



**కుషాయిగూడ,ఆగస్టు 29, (తెలంగాణ దిశ)** :వినాయక చవితి వేడుకలలో భాగంగా కుషాయిగూడ పోలీస్ స్టేషన్ లో మూడవ రోజు (శుక్రవారం) పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. రాచకొండ కమిషనరేట్ మల్కాజిగిరి డిసిపి పివి. పద్మజ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుషాయిగూడ ఏసిపి వై. వెంకట్ రెడ్డి కుషాయిగూడ ఎస్ హెచ్ఓ ఎల్. భాస్కర్ రెడ్డి, కీసర ఎస్ హెచ్ఓ ఏ. అంజనేయులు, కుషాయిగూడ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్లు, కాప్రా ప్రెస్ క్లబ్ సలహాదారులు చర్లపల్లి కాలనీల సమాఖ్య అధ్యక్షులు ఎంపల్లి పద్మా రెడ్డి, బెలిదె అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ కారణాలతో వాటర్ ప్లాంట్‌ను సీజ్ చేయడం సమంజసం కాదు.?

**కుత్బుల్లాపూర్, ఆగస్టు 29, (తెలంగాణ దిశ)** :రాజకీయ కారణాలతో వాటర్ ప్లాంట్‌ను సీజ్ చేయడం ఎంత వరకు సమంజసమని ఆకుల సతీష్ ప్రశ్నించారు. జగద్గిరిగుట్టలో బిజెపి నేత పున్నారెడ్డి కుమారుడు ఉదయ్ (అంగ వైకల్యం కలిగిన మూగ, చెవిటి) నడుపుతున్న వాటర్ ప్లాంట్‌ను మండల రెవిన్యూ అధికారులు, స్థానిక ఎమ్మెల్యే సహకారంతో రాజకీయ కక్ష సాధింపుగా సీజ్ చేశారని ఆరోపించారు. ఒక అంగవైకల్యం ఉన్న వ్యక్తిని ఇలా లక్ష్యంగా చేసుకోవడం అన్యాయమన్నారు.ప్రస్తుతం అదే ప్రాంతంలో నడుస్తున్న 40 వాటర్ ప్లాంట్లు యథావిధిగా పనిచేస్తుండగా, కేవలం ఉదయ్ ప్లాంట్‌ను మాత్రమే సీజ్ చేయడం ద్వంద్వ వైఖరికి నిదర్శనమన్నారు. ప్రత్యేకంగా ఇప్పుడు వినాయక నవరాత్రుల సందర్భంగా వినాయక మండపాలకు ఉచితంగా నీటి సరఫరా అందిస్తున్న సమయంలో రాజకీయ కారణాలతో ప్లాంట్‌ను సీజ్ చేయడం ఎంతవరకు సబబు? ఇది పూర్తిగా రాజకీయ ప్రతీకార చర్యేనన్నారు. ఈ మేరకు అధికారులకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు ఎమ్మెల్యే వివేకానంద డౌన్ డౌన్" అంటూ నినాదాలు చేశారు. అలాగే, స్థానిక బీజేపీ నాయకుడు కూడా బిఆర్ఎస్ నాయకులకు సహకరించడం బాధాకరమని అన్నారు. వెంటనే ఉదయ్ వాటర్ ప్లాంట్‌ను తిరిగి ప్రారంభించి, ఆయనకు న్యాయం



చేయాలన్నారు. లేదంటే, మిగిలిన 40 ప్లాంట్లను కూడా సీజ్ చేయాలన్నారు. లేని పక్షంలో రాబోయే మంగళవారం తహసిల్దార్ కార్యాలయాన్ని ముట్టడించి ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పులి బలరాం, భీమ్ రాజ్, పున్నారెడ్డి, శ్రీరాములు, మహేష్, నల్ల జై శంకర్ గౌడ్, సాయి నేత, వసుంధర తదితరులు పాల్గొన్నారు.

# భూల్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా గణపతి పూజలు

**కాప్రా, ఆగస్టు 29, (తెలంగాణ దిశ)** :కాప్రా డివిజన్ పరిధిలోని సాయి బాబానగర్ భూల్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన గణనాధునికి మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం విఠల్ నాయక్ మాట్లాడుతూ సమాజ అభివృద్ధి, యువత ప్రగతి కోసం ఇలాంటి సంఘాలు ముందుకు రావడం చాలా అభినందనీయమని అన్నారు. పూజా కార్యక్రమం శాంతి, సౌభాగ్యం, ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. యువత సామాజిక సేవలో మరింత చురుకుగా పాల్గొని సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ విభాగం డివిజన్ నాయకుడు ముర్తజా, రియాజ్, ఎం. ప్రదీప్, రాజేందర్ సింగ్, సర్జన్ భుల్, జితాధేర్ సింగ్, కిరణ్ సింగ్, రాజేష్ సింగ్, భరత్ సింగ్, సురేష్ సింగ్, రతన్ సింగ్, పవన్ సింగ్, హరా? సర్కి, మధు



కుమార్,ప్రకాష్ సింగ్, రాహుల్ సింగ్, రూపేష్ సింగ్, కార్తీక్ సింగ్, రితిక్ భుల్, లోకేష్ సింగ్, జాన్సన్, సంతోష్ భూల్, రాజేష్ సింగ్, చేతన్ సింగ్, మనీష్ సింగ్, పృధ్వీరాజ్, దేవాన్ష్, దినేష్ శివం, సాధమ్ తదితరులు పాల్గొన్నారు. యూత్ అసోసియేషన్ సేవా కార్యక్రమాలను అభినందించారు. అలాగే స్థానిక ప్రజలు, సంఘ సభ్యులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# బజరంగ్ యూత్ గణనాధునికి ఉత్సవ సమితి సభ్యుల ప్రత్యేక పూజలు

**ఏఎస్ రావునగర్, ఆగస్టు 29, (తెలంగాణ దిశ)** :ఈసీఐఎల్ చౌరస్తాలో నెలకొల్పిన బజరంగ్ యూత్ గణనాధునికి భాగ్యనగర్ ఉత్సవ సమితి ఏఎస్ రావునగర్ డివిజన్ కమిటీ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

యూత్ అసోసియేషన్ అధ్యక్షులు, భారతీయ జనతా యువ మోర్చా రాష్ట్ర నాయకులు శరత్ చంద్ర చౌదరి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవ సమితి ఏఎస్ రావు నగర్ డివిజన్ కన్వీనర్ నీరుకొండ సతీష్ బాబు, కో కన్వీనర్ తాడూరి గగన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# నవంబర్ 2న హనుమాన్ దేవాలయంలో సామూహిక కోటి దీపోత్సవ పూజలు

**ఏఎస్ రావునగర్, ఆగస్టు 29, (తెలంగాణ దిశ)** :ఏఎస్ రావు నగర్ లోని శ్రీ హనుమాన్ దేవాలయంలో నవంబర్ 2న సామూహిక కోటి దీపోత్సవ పూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ధార్మిక సంఘం నాయకులు తెలిపారు. శుక్రవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని కలిసి సామూహిక కోటి దీపోత్సవ పూజా కార్యక్రమాల ప్రాముఖ్యతను వివరించారు. ఏర్పాట్లపై ఎమ్మెల్యేతో చర్చించారు. ఈ కార్యక్రమానికి హాజరుకావాలని ఆయనను ఆహ్వానించారు. ప్రతి సంవత్సరం ఈ పూజలలో వేలాది మంది భక్తులు పాల్గొంటారని, ఈ సారి కార్యక్రమాన్ని మరింత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు జోరుగా సాగుతున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ధార్మిక సంఘం సభ్యులను అభినందించారు. ప్రభుత్వం తరపున సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో



మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, భార్గవ రామారావు, కాసం మహిపాల్ రెడ్డి, మురళి పంతులు, సిహెచ్. కృష్ణారావు, కృష్ణమూర్తి, నర్సింగ్ రావు, చంద్రకుమార్, మల్లికార్జున్ రావు, సూర్య ప్రకాష్, సూర్య నారాయణ, శివ, సాయి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## దేశగతిని మార్చనున్న ఖనిజాలు..!

ఓవైపు బంగారం.. మరో వైపు పెట్రోలియం .. ఈ రెండు దేశగతిని మార్చేయబోతున్నాయి. భారత దేశం 80 శాతం పెట్రోలియం ఉత్పత్తులు దిగుమతి చేసుకుంటుంది. కేవలం 20 శాతం మాత్రమే మన దేశంలో లభిస్తోంది. అలాగే బంగారం కూడా విదేశాల నుంచే దిగుమతి చేసుకుంటున్నాం. ప్రపంచంలో బంగారం ఎక్కువగా వినియోగించే దేశాల్లో భారత్ ఒకటి. ఈ దిగుమతుల కారణంగా మన రూపాయి విలువ తగ్గుతోంది. విదేశా మారక నిల్వలు తగ్గిపోతున్నాయి. ఇలాంటి పరిస్థితిలో భారత ఆర్థిక వ్యవస్థకు ఊపిరిపోసేలా భారీ బంగారు నిల్వలను జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (జేఎస్ఐ) గుర్తించింది. ఇది దేశ ఆర్థిక రంగంలో కొత్త ఆశలను రేకెత్తిస్తోంది. రాష్ట్రంలోని నాలుగు జిల్లాల్లో సుమారు 20 మెట్రిక్ టన్నుల బంగారు నిల్వలు ఉన్నట్లు అంచనా. ఇది బంగారం దిగుమతులపై ఆధారపడే భారత్‌కు ఊరట కలిగించే అంశం. ఒడిశా ప్రభుత్వం ఇప్పటికే మైనింగ్ పనులను ప్రారంభించి, త్వరలో వేలం నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తోంది. జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా ఒడిశాలోని నాలుగు జిల్లాల్లో 20 మెట్రిక్ టన్నుల బంగారు నిల్వలను గుర్తించింది. ఈ నిల్వలు దేశంలో బంగారం ఉత్పత్తిని పెంచి, విదేశీ దిగుమతులపై ఆధారపడే తీవ్రతను తగ్గించే అవకాశం ఉంది. భారత్ ఏటా భారీ మొత్తంలో బంగారాన్ని దిగుమతి చేస్తుంది. ఇది విదేశీ మారక నిల్వలపై ఒత్తిడిని పెంచుతుంది. అధికారిక గణాంకాలు ఇంకా అందుబాటులో లేవు. అయితే, ప్రాథమిక అంచనాల ప్రకారం బంగారు నిల్వలు 10 నుండి 20 మెట్రిక్ టన్నుల వరకు ఉండవచ్చని సూచిస్తున్నాయి. భారతదేశం మొత్తం బంగారు దిగుమతులతో పోలిస్తే ఇది చిన్నదే అయినప్పటికీ, దేశీయ బంగారు ఉత్పత్తిని పెంచే దిశగా ఇది ఒక ముఖ్యమైన అడుగు. ఒడిశా ప్రభుత్వం, ఒడిశా మైనింగ్ కార్పొరేషన్, ఊఎ ఈ ఆవిష్కరణను వాణిజ్యీకరించడానికి వేగంగా పనిచేస్తున్నాయి. దేవ్‌ఘర్ జిల్లాలోని మొదటి బంగారు మైనింగ్ బ్లాక్ వేలానికి సిద్ధమవుతోంది. నిక్షేపం నాణ్యత, దాని మైనింగ్ సామర్థ్యాన్ని నిర్ధారించడానికి ఉ3 నుండి ఉ2 స్థాయిల వరకు వివరణాత్మక డ్రిల్లింగ్, నమూనా సేకరణ జరుగుతోంది. ఈ బంగారు నిక్షేపాన్ని వాణిజ్యపరంగా తవ్వితే, స్థానిక ప్రాంతంలో మౌలిక సదుపాయాలు, ఉపాధి, సేవల విస్తరణకు వీలు కల్పిస్తుంది. భారతదేశం బంగారం దిగుమతులపై ఆధారపడటాన్ని కొంతవరకు తగ్గించవచ్చు. ఒడిశాను ఇనుప ఖనిజం, బాక్సైట్‌లకు మాత్రమే కాకుండా బంగారు కేంద్రంగా గుర్తించవచ్చు. ఒడిశాలో ఇప్పటికే భారతదేశంలోని క్రోమైట్‌లో 96శాతం, బాక్సైట్‌లో 52శాతం ఇనుప ఖనిజ నిల్వలు 33శాతం ఉన్నాయి. ఇప్పుడు కొత్తగా బంగారు గనులు కూడా ఈ లిస్ట్‌లోకి వచ్చి చేరాయి. దర్యాప్తు, ప్రయోగశాల విశ్లేషణ తుది నివేదిక అందాల్సి ఉంటుంది. ఆ తర్వాత సాంకేతిక కమిటీల ద్వారా వాణిజ్య సాధ్యాసాధ్యాల మూల్యాంకనం చేస్తారు. పారదర్శక వేలం, పెట్టుబడి ఆకర్షణ. పర్యావరణ, సామాజిక ప్రభావ అధ్యయనం చేస్తారు. మొత్తంమీద ఒడిశాలో ఈ బంగారు నిక్షేపాల ఆవిష్కరణ భారతదేశ మైనింగ్ వ్యూహంలో ఒక కొత్త అధ్యాయాన్ని లిఖించగలదు. స్థానిక ప్రజలకు ఆర్థికంగా వరం కాగలదు. స్థానిక ఉత్పత్తి ద్వారా ఈ భారం తగ్గవచ్చు. మైనింగ్ కార్యకలాపాలు స్థానికులకు ఉపాధి అవకాశాలను సృష్టిస్తాయి, ఒడిశా ఆర్థిక వృద్ధికి దోహదపడతాయి. ఒడిశా ప్రభుత్వం ఈ బంగారు నిల్వలను సద్వినియోగం చేసుకునేందుకు వేగంగా అడుగులు వేస్తోంది. మైనింగ్ పనులు ప్రారంభించడం తోపాటు, త్వరలో వేలం నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తోంది. పారదర్శకమైన వేలం విధానం ద్వారా సమర్థవంతమైన కంపెనీలకు మైనింగ్ హక్కులు కేటాయించడం ద్వారా ఆదాయాన్ని పెంచుకోవచ్చు. ఆధునిక మైనింగ్ సాంకేతికతలను ఉపయోగించడం ద్వారా ఉత్పత్తి సామర్థ్యం పెరుగుతుంది. మైనింగ్ ఆదాయాన్ని ఒడిశాలో మౌలిక సదుపాయాలు, విద్య, ఆరోగ్య రంగాల అభివృద్ధికి వినియోగించవచ్చు. భారత్ ప్రపంచంలో అతిపెద్ద బంగారం దిగుమతి దేశాల్లో ఒకటి. 2024లో భారత్ దాదాపు 800 మెట్రిక్ టన్నుల బంగారాన్ని దిగుమతి చేసినట్లు అంచనా. ఒడిశాలో 20మెట్రిక్ టన్నుల నిల్వలు ఈ దిగుమతి భారాన్ని కొంత మేర తగ్గించవచ్చు. స్థానిక ఉత్పత్తి ద్వారా విదేశీ మారక ఖర్చు తగ్గడం వల్ల రూపాయి విలువ స్థిరీకరణకు దోహదం చేస్తుంది. స్థానిక ఉత్పత్తి పెరిగితే, దేశీయ మార్కెట్లో బంగారం ధరలు స్థిరంగా ఉండే అవకాశం ఉంది. భవిష్యత్తులో అధిక ఉత్పత్తి సాధ్యమైతే, భారత్ బంగారం ఎగుమతి దేశంగా మారే అవకాశం ఉంది.

# భూ సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

## - అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి





**మేడ్చల్ కలెక్టరేట్,ఆగస్టు 29, (తెలంగాణ దిశ) :**రెవెన్యూ సదస్సులు, భూ భారతి సదస్సులలో వచ్చిన దరఖాస్తులను జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి పరిశీలించారు. శుక్రవారం ఆయన ఘట్కేసర్ మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా తహాశీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రెవిన్యూ దరఖాస్తుల పరిష్కారానికి అవసరమైన సలహాలు సూచనలు అందజేశారు. సాధ్యమైనంత తొందరగా దరఖాస్తులను పరిష్కరించాలని సూచించారు. మండలం పరిధిలో పరిష్కారం కాని దరఖాస్తులను వెంటనే ప్రభుత్వానికి విన్నవించి ప్రభుత్వ నిబంధనల మేరకు పూర్తి అయ్యేలా చూడాలని సూచించారు. రెవెన్యూ రికార్డులను, పరిపాలన పరమైన రిజిష్టర్లను ఆయన పరిశీలించారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని కుల, ఆదాయ, లోకల్ (స్థానికత) తదితర సర్టిఫికెట్ల కోసం చేసుకున్న దరఖాస్తులను పెండింగ్ లేకుండా చూడాలని సూచించారు. నిర్దేశించిన సమయంలోపు సర్టిఫికెట్లను జారీ చేయాలని ఆదేశించారు. సర్టిఫికెట్ల జారీలో ఎలాంటి పొరపాట్లు దొర్లకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. పరిపాలన పరమైన ఫైళ్ళను పెండింగ్ లేకుండా చూసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. దరఖాస్తులను పెండింగ్ లో పెట్టకుండా త్వరితగతిన పరిష్కరించాలని, దరఖాస్తుల పరిష్కార ప్రక్రియలో అవసరమైతే క్షేత్రస్థాయి పర్యవేక్షణ నిర్వహించాలని అదనపు కలెక్టరు సూచించారు. అదే విధంగా క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యల గురించి ఎంఆర్ఓ ను అదనపు కలెక్టరు అడిగి తెలుసుకున్నారు. మీ సేవ ద్వారా జారీ చేసే సర్టిఫికెట్ల గురించి ఆరా తీస్తూ, సర్టిఫికెట్ల జారీలో జాప్యం లేకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులను గుర్తించి ధృవీకరణలు జారీ చేయాలన్నారు. అనంతరం ఘట్కేసర్ మున్సిపల్ కమీషనర్ రాజేష్ తో కలిసి ఏదులాబాదు చెరువులో వినాయక నిమజ్జన ఏర్పాట్లను అదనపు కలెక్టర్ పరిశీలించారు. సంబంధిత శాఖల అధికారులకు అవసరమైన సలహాలు, సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ తహసీల్దార్ రజని, డిటి రాజేందర్, సీనియర్ అసిస్టెంట్ఆదిత్య, సర్వేయర్ రూపా, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఇన్సిడెంట్ ఫ్రీ ఈవెంట్ గా వినాయక నిమజ్జనం

## - మేడ్చల్ జిల్లా కలెక్టర్ మను చౌదరి





**మేడ్చల్ కలెక్టరేట్, ఆగస్టు 29, (తెలంగాణ దిశ) :**ఇన్సిడెంట్ ఫ్రీ ఈవెంట్ గా వినాయక నిమజ్జనాన్ని జరిపేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి తెలిపారు. వినాయ నిమజ్జన ఏర్పాట్లలో భాగంగా శుక్రవారం శామీర్ పేట్ చెరువులో నిర్వహిస్తున్న ఏర్పాట్లను అడిషినల్ డిసిపి పురుషోత్తంతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్ అండ్ బి వారు నిర్మిస్తున్న రోడ్డును పరిశీలించి, వినాయక వాహానాల రాకపోకలకు సరిపడే విధంగా రోడ్డు నిర్మించాలని సూచించారు. చెరువులో నీటి శాతం పెరిగినందున నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఏలాంటి ప్రమాదాలు జరుగకుండా బ్యారికేడ్లు పకడ్బందీగా నిర్మించాలని సూచించారు. చెరువు దగ్గర రెండు పాయింట్లలో క్రేన్ లు ఏర్పాటు చేయడం జరుగుతుందని, లైటింగ్, శానిటేషన్, వైద్య సదుపాయం, త్రాగునీరు, టాయిలెట్లు తదితర అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు. గతంలో కంటే ఎక్కువ వినాయక విగ్రహాలు నిమజ్జనం అవుతాయని అందుకనుగుణంగా ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. పోలీసు, ట్రాఫిక్ బందోబస్తు, మత్య , ఫైర్ శాఖల వారు వారికి కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహిస్తున్నారన్నారు. భక్తులు వినాయక నిమజ్జనాన్ని నిరాటంకంగా ఆనందోత్సహాలతో జరుపుకునేందుకు సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది 24 గంటలు విధులు నిర్వహిస్తారని కలెక్టర్ అన్నారు. చెరువు పరిసర ప్రాంతాలలో ఉన్న చెత్తను తొలగించి పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని మున్సిపాలిటి అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో కీసర ఆర్డిఓ ఉపేందర్ రెడ్డి, శామీర్ పేట్ ఎంఆర్ఓ యాదగిరిరెడ్డి, ఆర్ అండ్ బి అధికారి శ్రీనివాస్ మూర్తి, శామీర్ పేట్ సిఐ శ్రీనాథ్, ఎస్ఐ శశివర్ధన్ రెడ్డి, ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ మధుసూదన్, విద్యుత్తు శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి




**నాగారం, ఆగస్టు 29, (తెలంగాణ దిశ) :**మున్సిపాలిటీలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని కోరుతూ సెప్టెంబర్ 7వ తేదీన సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించే తలపెట్టిన సదస్సును విజయవంతం చేయాలని కోరుతూ ఐఎఫ్ టియు ఆధ్వర్యంలో శుక్రవారం గోడ పత్రికను ఆవిష్కరించారు. నాగారం వాటర్ ట్యాంక్ వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో ఐఎఫ్ టియు నాయకుడు వీరస్వామి మాట్లాడుతూ ప్రభుత్వం తక్షణమే కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఇందుకోసం ఏర్పాటుచేసిన సభను మున్సిపల్, జిహెచ్ఎంసి కార్మికులు హాజరై విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో నాగారం మున్సిపల్ నాయకులు మహేష్, యు. స్వామి, సిహెచ్. రవి, జి. సతీష్, విశాల్, రాజు, బాలయ్య, ఐఎఫ్ టియు నాయకులు పి. శివబాబు, బి. యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# హరిత వనం కాలనీ గణేశునికి విశేష పూజలు






**కుత్బుల్లాపూర్, ఆగస్టు 29, (తెలంగాణ దిశ) :**బాచుపల్లి హరిత వనం కాలనీ గణేశునికి అఖిల భారత ధర్మ జాగరణ సంయోజక్, ఆర్ఎస్ఎస్ ప్రచారక్ ఆలె శ్యామ్ కుమార్ జీ విశేష పూజలు నిర్వహించారు. భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి(బిజియుఎస్) కార్యదర్శులు రమేశ్, మహిపాల్ రెడ్డి, కుత్బుల్లాపూర్ అసెంబ్లీ కన్వీనర్ గిరివర్ధన్ రెడ్డి, బాచుపల్లి, నిజాంపేట కన్వీనర్లు సుబ్బారావు, చక్రధర్ లతో కలిసి వివిధ వినాయక మండపాలను సందర్శించారు. ఇందులో భాగంగా హరితవనం కాలనీలో మాజీ కార్పొరేటర్ విజయలక్ష్మి సుబ్బారావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేశ్ మండపాన్ని శ్యామ్ జీ సందర్శించారు. వినాయకుణ్ణి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా పురోహితులు వేద ఆశీర్వచనం అందించారు. విజయలక్ష్మి సుబ్బారావు దంపతులు శాలువాతో సత్కరించి జ్ఞాపికను బహూకరించారు. అత్యంత వైభవోపేతంగా సాంప్రదాయబద్ధంగా ప్రతి రోజు హెూమాలతో గణేష్ నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్న కమిటీ వారిని శ్యామ్ జీ అభినందించారు. ఈ కార్యక్రమంలో రామ్ ప్రసాద్ జీ, డాక్టర్ ఎంఎస్. రాజు, కొండమ నాయుడు, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

# రామ మందిర నిర్మాణానికి శ్రీకారం

**కమాన్ పూర్,తెలంగాణ దిశ :** కమాన్ పూర్ మండల కేంద్రంలో భవ్యమైన రామ మందిర నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. శిథిలమైన ఆంజనేయ స్వామిదేవాలయంను తొలగించి ఆస్థానంలో రామ మందిర నిర్మా ణానికి శ్రీహనుమాన్ సేవా సమితి సభ్యులు పూనుకున్నారు. హను మాన్ సేవా సమితి ఆధ్వర్యంలో స్వామివారి వద్ద పూజలు నిర్వహి ంచి స్వామివారిని తాత్కాలికంగా పెట్టడం జరిగింది. దాతల సహా య సహకారాలతో మళ్లీ నూతన శ్రీరామ మందిర నిర్మాణం జరగనుందని సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వరప్రసాద్ ఆచార్యులచేతుల మీదుగా ఉదయం జరిగింది. ఉదయం 6 గంట లకు పెద్ద ఎత్తున పూజా పునస్కారాలు చేసి స్వామివారిని ఆయన స్థలం నుండి పక్కకు పెట్టడం జరిగింది. శిథిలమైన గుడి స్థానంలో నూతన గుడి నిర్మాణం త్వరలో ప్రారంభమవుతుం దని భక్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ హనుమాన్ సేవా సమితి అధ్యక్షులు సుద్దాల కృష్ణమూర్తి భక్తులు పిన్ రెడ్డి కిషన్ రెడ్డి జంగేపల్లి అజయ్ దేవనూరి చంద్రమౌళి చెన్నోజు బ్రహ్మాచారి సంఘం శ్రీనివాస్ మల్లారపు అరుణ్ కుమార్ గుంపుల స్వామి కిషోర్ సంతోష్ శ్యామ్ సదానందం తదితరులు పాల్గొన్నారు.

# కుషాయిగూడ పోలీస్ స్టేషన్ లో ప్రత్యేక పూజలు.. అన్నప్రసాద వితరణ





**కుషాయిగూడ, ఆగస్టు 29, (తెలంగాణ దిశ) :**కుషాయిగూడ పోలీస్ స్టేషన్ లో ప్రతిష్టించిన గణనాధునికి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. సర్కిల్ ఇన్ స్పెక్టర్ ఎల్ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన పూజా కార్యక్రమానికి కుషాయిగూడ ఏసిపి వెంకట్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ప్రత్యేక పూజల అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఏసీపీ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. ఇందుకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ఆయన అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిటెక్టివ్ ఇన్ స్పెక్టర్ వెంకటేశ్వర్లు, సబ్ ఇన్ స్పెక్టర్లు సుధాకర్ రెడ్డి, వెంకన్న, సతీష్, విజయ్, భాగ్యనగర్ ఉత్సవ సమితి ఏఎస్ రావు నగర్ డివిజన్ అధ్యక్షుడు నీరుగొండ సతీష్ బాబు, కోకన్వీనర్ తాడూరు





గగన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# శాతవాహన ఆచార్యునికి బెస్ట్ టీచర్ అవార్డు

**కరీంనగర్ం,తెలంగాణ దిశ :** మైనారిటీ సంక్షేమ శాఖ,తెలంగాణ ఉర్దూ అకాడమీ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని ఉత్తమ ఉపాధ్యాయులను, ఆచార్యులను 2022-23 సంవత్సరానికి మన శాతవాహన విశ్వవిద్యాలయ ఉర్దూ విభాగ సహాయ ఆచార్యులు డాక్టర్ నజీముద్దీన్ మునవర్ ఎంపిక చేసి రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి, మైనార్టీ సంక్షేమ శాఖమంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఈ అవార్డును అం దజేశారు. జగిత్యాలవాసైన డాక్టర్ నజీముద్దీన్ మునావర్ ఉస్మానియా విశ్వవిద్యా లయంలో ఎం.ఏ ఉర్దూ, పిహెచ్డి పూర్తి చేసి 2015లో సహాయ ఆచార్యులుగా ఉర్దూ విభాగంలో చేరారు. దాదాపు 17 సంవత్సరాల బోధన అనుభవం కలిగి ఉన్న ఆయన ఉర్దూ శాఖాధిపతిగా వ్యవహరించారు. ప్రస్తుతం ఉర్దూ విభాగ బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్ గా స్పోర్ట్స్ బోర్డుకు సెక్రెటరీగా ఉన్నారు ఆయన మూడు పుస్తకాలు రచించి నాలుగు పుస్తకాలకు ఎడిటర్ గా చేశారుమూడు జాతీయ, ఒక అంతర్జాతీయ సదస్సును నిర్వహిం చారు. దాదాపు 25పరిశోధన పత్రాలను వివిధ సెమినార్లలో సమ ర్పించారు. ఆయన రాసిన మూడు పుస్తకాలకు ఉత్తమపుస్తకా లుగాబ హుమతి పొందారు. విశ్వవిద్యాలయరిజిస్ట్రార్ ఆచార్య జాస్తి రవికుమార్,పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ డి సురేష్ కుమార్, ఆర్ట్సకళాశాల ప్రిన్సిపల్ ఆచార్య సూరేపల్లి సుజాత, ఉర్దూ విభాగా ధిపతిడా. అబ్రారుల్ బాకీ,డా. జాఫర్, డా. హుమేరా తస్లీమ్, అర్థశాస్త్ర విభాగాధిపతి డా. శ్రీవాణి, వివిధ శాఖధిపతులు, అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు ఆయనను అభినందించారు.

# గణేష్ ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక పూజలు


**కుత్బుల్లాపూర్, ఆగస్టు 29, (తెలంగాణ దిశ) :**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 130 డివిజన్ రామ్ రెడ్డి నగర్ పరిధిలో ప్రతిష్టించిన గణనాథుడికి కాంగ్రెస్ పార్టీ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జీ కొలన్ హన్మంతరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కృష్ణారెడ్డి,సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామివారి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు ఆరోగ్యంగా, సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు సోమన్న గారి శ్రీధర్ రెడ్డి, హరికిరణ్ పటేల్, కరణ్, చందు, ప్రవీణ్, నరేందర్ రెడ్డి, సుబ్బు, నితీష్,రాజేష్,కోటి రెడ్డి, సతీష్,దయాకర్ రెడ్డి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, శివ, సంతోష్ ముదిరాజ్ పాల్గొన్నారు

# యువసేన గణనాధునికి పోలీసుల ప్రత్యేక పూజలు




**ఏఎస్ రావునగర్, ఆగస్టు 29, (తెలంగాణ దిశ) :** ఏఎస్ రావునగర్ డివిజన్ టిఎస్ఐఐసి కాలనీలో యువసేన యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాధుని పోలీస్ అధికారులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.
కుషాయిగూడ ఎసిపి వెంకటే రెడ్డి, కుషాయిగూడ సర్కిల్ ఇన్ స్పెక్టర్ ఎల్. భాస్కర్ రెడ్డి, సబ్ ఇన్ స్పెక్టర్ సాయిలు తదితరులు హాజరై ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారిని యువసేన యూత్ అసోసియేషన్ చైర్మన్ సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ ఉత్సవ కమిటీ అసెంబ్లీ కన్వీనర్ చల్లా ప్రభాకర్, ఏఎస్ రావునగర్ డివిజన్ కన్వీనర్ నీరుకొండ సతీష్ బాబు కో- కన్వీనర్ తాడూరి గగన్ కుమార్, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# కాప్రా చెరువులో కోలాహలంగా ప్రారంభమైన నిమజ్జనం

**కాప్రా, ఆగస్టు 29, (తెలంగాణ దిశ):** కాప్రా చెరువులో గణనాథుల నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా కొనసాగుతుంది. మూడవరోజు శుక్రవారం రాత్రి విఘ్నేశ్వరులను నిమజ్జనం చేయడానికి భారీగా ప్రజలు తరలివచ్చారు. ఈ సందర్భంగా భాగ్యనగర్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఇప్పటివరకు 100 నుండి150 వినాయకులను నిమజ్జనం చేశామని ఇంకా వర్షం పడుతున్న ప్రజలు భక్తులు జై బోలో గణేష్ మహారాజ్ కి జై... జై బోలో గణేష్ మహరాజ్ కి జై...అంటూ భారీగానే వినాయకుల నిమజ్జనం చేయడానికి తరలివ స్తున్నారని చెప్పారు. క్రేన్ల సహాయంతో వినాయకులను ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కొలనులో నిమజ్జనం చేస్తున్నామన్నారు.
భక్తులను ప్రజలను చెరువు నీళ్ల వైపు వెళ్లకుండా ఎలాంటి ప్రమాదాలు జరగకుండా పోలీసులు పర్యవేక్షిస్తున్నారని చెప్పారు. కాప్రా సర్కిల్ పరిధిలోని జిహెచ్ఎంసి అధికారులు క్రేన్ ద్వారా నిమజ్జనం చేస్తున్న విధానాన్ని, లేక్ పరిసరాల పరిశుభ్రతకు సంబంధించి పారిశుద్ధ్య కార్మికుల చేత ఎప్పటికప్పుడు శుభ్రత చేయిస్తున్నారు.
ప్రజలు, భక్తులు ప్రమాదాలకు గురైతే వైద్య శిబిరంలో వైద్యులు నిరంతరం అందుబాటులో ఉన్నారు. మల్కాజిగిరి డిసిపి పద్మజ రెడ్డి నేతృత్వంలో కుషాయిగూడ ఏసిపి వెంకట్ రెడ్డి, సిఐలు, ఎస్ఐల బందోబస్తు చర్యలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు.



# రేవంత్‌కు పెరిగిన పట్టు..!



**హైదరాబాద్,తెలంగాణ దిశ :** ఇండియా కూటమి నుంచి ఉపరాష్ట్రపతి ఎన్నికల పోరులో అనూహ్య పరిణామాలు చోటు చేసుకున్నాయి. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపాదనతో మాజీ సుప్రీంకోర్టు న్యాయమూర్తి, తెలంగాణ వ్యక్తి అయిన జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా రంగంలోకి దిగడం రాజకీయ వర్గాల్లో సంచలనంగా మారింది. కాంగ్రెస్‌లో తన మాటకు విలువ లేదని ప్రతిప క్షాలు తరచూ విమర్శలు చేసినా.. ఇండియా కూటమి అభ్యర్థిని ప్రతిపాదించి ఆమోదం తెచ్చుకో వడం ద్వారా రేవంత్ తన ప్రభావాన్ని చాటుకున్నాడు. ఇప్పటికే ఎన్డీయే అభ్యర్థిగా మహారాష్ట్ర గవర్నర్, తమిళనాడుకు చెందిన సిపి రాధాకృష్ణన్ ను ఖరారు చేసింది. ఇది లాంఛనమేనని భావించిన సమయంలో ఇ ండియా కూటమి నుంచి తెలంగాణ అభ్యర్థి బరిలోకి రావడం పోరును రసవత్తరంగా మార్చింది. మొదట్లో డీఎంకే రాజ్యసభ సభ్యుడు తిరుచ్చి రవిని ఇండియా కూటమి పరిగణనలోకి తీసుకుం దనే వార్తలు వచ్చినా, చివరికి రాజకీయ అనుబంధాలు లేని న్యా యవేత్త జస్టిస్ సుదర్శన్ రెడ్డిని ఎంపిక చేయడం నిజమైన ట్విస్ట్‌గా మారింది. 2007 నుండి 2011 వరకు సుప్రీంకోర్టు న్యాయమూ ర్తిగాపనిచేసిన సుదర్శన్ రెడ్డి,గోవా లోకాయుక్త తొలిచైర్మన్‌గా కూడా సేవలందించారు. ప్రస్తుతంహైదరాబాద్ అంతర్జాతీయ ఆ ర్బిట్రేషన్ మధ్యవర్తిత్వ కేంద్రం శాశ్వత ట్రస్టీగా ఉన్నారు. రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం ఆకుల మైలారం ఆయన స్వగ్రామం. ఉస్మానియా యూనివర్సిటీలో న్యాయ విద్యను అభ్యసించి, ఆంధ్రప్ర దేశ్ హైకోర్టులో న్యాయవాదిగా కెరీర్ ప్రారంభించారు. ప్రభుత్వ న్యాయవాదిగా, హైకోర్టు న్యాయమూర్తి గా, అనంతరం సుప్రీంకోర్టు జడ్జిగాతన ప్రతిభను చాటుకున్నారు. రాజ్యాంగ స మస్యలపై సుదర్శన్‌రెడ్డి ఇచ్చిన తీర్పులు దేశవ్యాప్తంగా చర్చనీయా ంశమయ్యా యి. నల్లధనం కేసులపై ఆయన తీర్పులు దుమారం రేపాయి. ఛత్తీస్‌ఘడ్‌లో ట్రైబల్స్ తో ఏర్పాటైన సల్వాజుడుం దళాలపై ఆయన ఘాటైన అభిప్రాయాలు వ్యక్తం చేశారు. మానవ హక్కుల కోసంతన స్వరాన్ని వినిపిస్తూ, ప్రజా ఉద్యమాల్లో చురుకుగా పాల్గొ న్నారు. తెలంగాణ ఉద్యమంలోనూ కీలక పాత్ర పోషించారు. ఉపరాష్ట్రపతి ఎన్నిక ఇప్పుడు తప్పనిసరిగా పోటీగా మారింది. రెండు కూటములుదక్షిణాది అభ్యర్థులను ఎంపికచేయడం గమనార్హం. బిజెపి అభ్యర్థి రాధాకృష్ణన్, ఇండియా కూటమి అభ్యర్థి సుదర్శన్ రెడిమధ్య జరిగే ఈ పోరును కాంగ్రెస్ నేతరాహుల్ గాంధీ "మానవ హక్కులనేతలబ బిజెపి" అనివ్యాఖ్యానించారు. గెలుపు ఓటమి ఏదై నా,ఇండియా కూటమి కనీసం పోరును లాంఛనమయంగా వదిలి పెట్టేపరిస్థితి లేదని ఈ నిర్ణయం తో స్పష్టమైంది. ఇప్పుడు వైసీపీ ఏవైపు నిలబడుతుందన్నది కీలకం. బిజెపి వైపు మొగ్గు చూపుతుందా లేక తెలుగు తేజంసుదర్శన్ రెడ్డి అభ్యర్థిత్వానికి మద్దతు ఇస్తుందా అనేది రాజకీయ సమీకరణాలను ప్రభావితం చేయనుంది.

## నాణ్యత ప్రమాణాలు లేక ప్రజల ప్రాణాలతో

# చెలగాటం ఆడుతున్న వాటర్ ప్లాంట్లు..?

### కఠిన చర్యలు తప్పవు: మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్..



**జమ్మికుంట,తెలంగాణ దిశ :**ప్రజలకు అనువుగా ఉండేందుకు జమ్మికుంట మున్సి పాలిటీ పరిధిలో వాటర్ ప్లాంట్ లను ఏర్పాటు చేసుకున్నారని, నాణ్యత ప్రమాణాలు లేకుండా ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న వాటర్ ప్లాంట్ లపై కఠిన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్, అన్నారు. జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని జయశ్రీ వాటర్ ప్లాంట్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలకు నాణ్యమైన తాగు నీరు అందించాలని ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ లోని క్యాన్లు 90రోజులకు ఒకసారి మార్చాలని, నీటిలో ఎంత శాతం క్లోరిన్ కలపాలో కూడా తెలియని షాప్ లోని వర్కర్లను షాప్ లలో ఉంచుతున్నారని, క్యాన్ లో పురుగులు ఉంటున్నాయని కమిషనర్ ఆవేదన వ్యక్తం చేశారు. డబ్బులు ఇచ్చి రోగాలను తెచ్చుకుంటున్నామని, ఇటువంటి వాటిపై కఠిన చర్యలు తీసుకుంటామని, మున్సిపాలిటీ పరిధిలో 25 వాటర్ ప్లాంట్ లు ఉన్నాయని, వాటిని తనిఖీ చేస్తామని ఆయన అన్నారు. షాప్ లైసెన్స్ ల గడువు ముగిసిన రెన్యువల్ చేసుకోవడంలో అలసత్వం వహిస్తు న్నారన్నారు. కొన్ని ప్లాంట్ లలో క్లోరిన్ కు బదులుగా బ్లీచింగ్ క లుపుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

# పీడిస్తున్న ఎరువుల కొరత..?




**మంచిర్యాల,తెలంగాణ దిశ :**జిల్లా సహా రాష్ట్ర వ్యాప్తంగా రైతులపై కొత్త రకమైన భారం పడుతుంది. వ్యవసాయానికి అవసరమైన ప్రధాన ఎరువులు (యూరియా, డీఏపీ, కాంప్లెక్స్, పొటాష్) కావాలంటే వాటితోపాటు లింకు ప్రోడక్ట్స్ తప్పనిసరిగా కొనాలంటూ బలవంతపు షరతులు విధిస్తున్నారు వ్యాపా రులు, కంపెనీ నిర్వాహకులు. దీనితో రైతులపై భారం తప్పడం లేదు. లింకు వద్దంటే హోల్ సేల్ వ్యాపారి ఎక్కువ ధరకు ఎరువులను రిటైలర్ కి పంపిస్తుండటంతో రైతులకు మరికొంత కలిపి అమ్ముతున్నారు. ఏ లారీలోనైనా ప్రధాన ఎరువుకు 10నుంచి 15 శాతం లింకు ఎరువులను పంపుతున్నారు. హోల్ సేల్ వ్యాపారులు రిటైల్ డీలర్లకు లింకు పెడితే.., ఎరువుల దుకా ణాల్లోకి వెళ్లిన రైతుకు, ఒక సంచి యూరియా కావాలంటే, ఫలానా బయో ఫర్టిలైజర్ కూడా కొనాలని, డీఏపీకి తోడు ఈ బలం ప్రొడక్టు తీసుకో వాలి అని చెప్పే పరిస్థితి ఏర్పడింది. సొసైటీలకు వస్తున్న ఎరువులు కొంతే అవుతుండటంతో రైతులు ప్రైవేటులో తీసుకోవాల్సిన దుస్థితి. దీనితో రైతు వద్దకు వచ్చిన ప్రధాన ఎరువు బిల్లు కంటే, లింకు ప్రోడకట్స్ వల్లే మొత్తం ఖర్చు రెండు నుంచి మూడు రెట్లు పెరుగుతోందని బాధపడుతున్నారు. తులకు అంటగడుతున్న చాలా ప్రొడక్టులు ఏఉపయోగం ఇవ్వకపోవడంతో రైతు పెట్టిన ఖర్చు వృధా అవుతోంది. దీనితో ఎరువులకే అదనపు ఖర్చు పెట్టిన రైతు విత్తనాలు, పురుగు మందుల కోసం అప్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. మరోవై పు సరైన ఎరువులు సమయానికి అందకపోవడ ంతో పంట దిగుబడి తగ్గిపోతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లింకు ప్రొడక్టులపై 40నుంచి 60 శాతం వరకు లాభం వస్తుండటం తో వాటిని బలవంతం గా రైతులపై మోపుతున్నారని సమా చారం. కంపెనీ టార్గెట్లు నెరవేర్చ డమే లక్ష్యంగా వ్యాపారులు రైతును వంచి స్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కంపె నీలు ఇచ్చే అవసరం లేని లింకు ప్రొడ క్టులను అమ్మడం వల్లహోల్ సేల్ డీల ర్లకు కమిషన్లు, విహారయా త్రల,అధిక మొ త్తంలో ప్రొడక్టు అమ్మితే తక్కువ ధరకు ఎరువులను ఇవ్వడమో లేదా ఒక ప్రొడక్టుకు మరో ప్రొడ క్టు ఉచితంగా ఇస్తుండటంతో వ్యాపారులు సైతం రైతులకు లింకు పెట్టి ఎరువులను విక్రయిస్తున్నారు.

# యూరియా కోసం పడిగాపులు?

**నల్గొండ,తెలంగాణ దిశ :**తెలంగాణలో రైతులు యూరియా కొరతతో ఇబ్బందులు పడుతున్నారు. రోజంతా నిలుచున్నా యూరియా బస్తా దొరకడం కూడా గగనంగా మారింది. గత కొద్ది రోజులుగా సహకార సంఘాల కార్యాలయాల్లో గంటల తరబడి వేచి చేసినా దొరకడం లేదని అన్నదా తలు వాపోతున్నారు. రేయింబవళ్లు అక్కడే ఉన్నప్పటికీ చివరకు యూరియా లేదన్న సమాధానంతో నిరాశతో వెనుదిరుగుతున్నారు. చెప్పులుక్యూలైన్ లో పెట్టి మరీ ఎదురుచూపు లు చూస్తున్నారు. భారీ వర్షంలోనూ క్యూ లైన్ లో ఉండి ఎదురు చూస్తున్నారు. అధికారులు తమ గోడును పట్టించుకోవడం లేదని ఆవేదన చెందుతున్నారు. మరోవైపు కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు కేటాయించిన యూరియాను విడుదల చేయాలని పార్లమెంటుఆవరణలో కాంగ్రెస్ ఎంపీలు నేడు ఆందోళనకు దిగారు. రీజన్ ఇదేనా? బస్తా కూడా దొరకక... తెలంగాణకు కేటాయించిన యూరి యాను బీజేపీ పాలిత ప్రాంతాలకు పంపుతున్నారంటూ కాంగ్రెస్ ఎంపీలు ఆందోళనకు దిగారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలపై కేంద్ర ప్రభుత్వం వివక్షత చూపుతుందని ఎంపీలు ఆరోపించారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమై ఇన్ని రోజులు గడుస్తున్నా, వర్షాలు సమృద్ధిగా పడుతున్నప్పటికీ యూరియా కొరతతో రైతాంగం ఇబ్బందులు పడుతుంది. గంటల తరబడి క్యూ లో నిల్చున్నప్పటికీ తమ వంత వచ్చేసరికి బస్తా అయినా దొరకకపోతుందా? అన్న ఆశతో అన్నదాత లు పనులు మానుకుని సొసైటీ కార్యాలయం చుట్టూ తిరుగుతు న్నామని అన్నదాతలు ఆవేదన చెందుతున్నారు. చివరకు ఒక్కొక్క రికి ఒక్క బస్తా ఇస్తుండటంతో అది సరిపోదని కూడా మరికొందరు వాపోతున్నారు. అర్హత ఉన్నోళ్లు టెన్షన్ పడక్కర్లేదు నాట్లు వేసి ఇన్ని రోజులవుతున్నా... రైతులు వరి నాట్లు వేసి నెలన్నర దాటుతున్నప్పటికీ యూరియా దొరకక ఇబ్బందులు పడుతున్నామ ని అన్నదాతలు ఆవేదన చెంతున్నారు. రేపు రా, మాపురా అంటూ తమను తిప్పుకుంటున్నారే తప్పించి యూరియా బస్తాలు ఇవ్వకుండా అధికారులు ఇబ్బందులు పెడుతున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. అనేక ప్రాంతాల్లో యూరియా కోసం రైతులు రోడ్డెక్కి ఆందోళనకు దిగుతున్నారు. బీఆర్ఎస్ నాయకులు కూడా రైతుల ఆందోళనలో పాలుపంచుకుంటున్నారు. ఎప్పుడూ లేనిది ఈ ఏడాది యూరియా కొరత ఎందుకు వచ్చిందని బీఆర్ఎస్ నేతలు నిలదీస్తున్నారు. మొత్తం మీదతెలంగాణలో యూరియా కొరతతో ఖరీఫ్ సీజన్ లో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తగినచర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. అయితే కేంద్ర ప్రభుత్వం తాజాగా తెలంగాణకు యాభై వేల మెట్రిక్ టన్నులు సరఫరా చేస్తామని కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చింది. మరి ఏమేరకు యూరియా సరఫరా అవుతుందన్నది చూడాలి.

# గిరిజన ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## – ఐటీడీఏ ప్రాజెక్టు అధికా బి. రాహుల్



**భద్రాద్రి కొత్తగూడెం,తెలంగాణ దిశ :** ఎగువన కురుస్తున్న భారీ వర్షాల కారణంగా భద్రాచలం వద్ద గోదావరి నది నీటిమట్టం 43కు చేరుకున్నందున మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసినందున ఎగవ కురుస్తున్న వర్షాలకు గోదావరి క్రమేపీ పెరుగుతూ ఉధృతంగా ప్రవహిస్తున్నం దున, గోదావరి నది పరివాహక లోతట్టు ప్రాంత గిరిజన ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఐటిడిపిఓ రాహుల్ అన్నారు. అత్యవసర మైతేతప్ప బయటికి రావద్దని సూచించారు. గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా జిల్లాలోని కొన్ని ప్రాంతాలలో వాగులు,వంకలుపొంగిపొర్లుతున్నాయని అన్నారు. ఉధృతంగా ప్రవ హిస్తున్న చెరువులు,వాగులు,వంకల వద్దకు వీడియోల కోసం, సెల్ఫీలకోసంవెళ్లి ప్రమాదాలకు గురి కావద్దని సూచించారు. వాహ నదారులు ప్రయాణాలు చేసేటప్పుడు తగుజాగ్రత్తలు పాటించాలని అన్నారు. గిరిజనసంక్షేమ ఆశ్రమపాఠశాలల్లో చదివే గిరిజన విద్యా ర్థినీ విద్యార్థులు పొంగుతున్న వాగులు,చెక్‌డ్యాముల వద్దకు వెళ్లకుం డాచూడాలని అన్నారు. గోదావరినది పరివాహక ప్రాంతంలో నివ సిస్తున్న గిరిజనులు వరద ముంపునకు గురిఅయితే వెంటనే అధికా రులసూచనలు పాటించి పునరావాస కేంద్రాలకు వెళ్లాలని అన్నారు. చ08744-241950,( వాట్సాప్) 9392919743,ఐటీడీఏ భద్రాచ లం కంట్రోల్‌రూమ్ నెంబర్ 799 5268 352,సబ్ కలెక్టర్ ఆఫీస్, 08743-2324444,(వాట్సాప్) 93479 10737 నంబర్లకు ఫోన్ ద్వారా తెలియజేయాలని ఆయన కోరారు.

## అనారోగ్య బాధితులకు అండగా నిలుస్తున్న మంత్రి శ్రీధర్ బాబు

**-2లక్షల 50వేల ఎల్ఓసి పత్రాల అందజేత**



**మంథని,తెలంగాణ దిశ :** పేద ప్రజలకు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అండగా నిలుస్తున్నారు. అనారోగ్య బాధితుల కు మంత్రి శ్రీధర్ బాబు ఎల్ఓసీలు మంజూరు చేయిస్తూ భరోసా కల్పిస్తున్నా రు. తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంథని నియోజకవర్గ పరిధిలోని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారాం మండలంలోని గారేపల్లి కి చెందిన సబ్బానిదివ్య కు 2లక్షల 50వేల ఎల్ఓసిని మంజూరు చేసి ఇప్పించారు. సబ్బాని దివ్య అనారోగ్యంతో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతు సహాయం కొరకు మంత్రి శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు ను సంప్రదించగా వెంటనే స్పందించిన ఆయన ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా వైద్య ఖర్చుల నిమితం వీరికి 2లక్షల50 వేల ఎల్ఓసి మంజూరు చేయించారు.మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎల్ఓసి పత్రాలను అందజేశారు.2లక్షల 50 వేల ఎల్ఓసి మంజూరు చేపించి అండగా నిలిచినా మంత్రి శ్రీధర్ బాబు కు దివ్య కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

## శ్రీ ఆదివరాహస్వామి కమిటీకి దరఖాస్తులు

**కమాన్ పూర్,తెలంగాణ దిశ :**కమాన్ పూర్ మండల కేంద్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ ఆదివారహ స్వామి యొక్క పునరుద్ధరణ కమిటీ కొరకు దరఖాస్తు చేసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ దేవాదాయ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శైలజ రామయ్య ర్ ఒక ప్రకటన విడుదల చేశారు.

ఎండోమెంట్ చట్టం ప్రకా రం నోటిఫికేషన్ జారీ ఆగస్టు 19 వ తేదీ తర్వాత ఆసక్తి గల వ్యక్తులు కమిటీ సభ్యత్వం కోసం తమ దరఖాస్తులను నిబం ధనల లోని ఫారం రెండు ద్వారా నిర్దేశించిన ప్రొఫార్మాలో ఈ నోటీసు తేదీ నుండి 20 రోజుల లోపు హైదరాబాదులోని దే వాదాయ డైరెక్టర్ మరియు సబ్జెక్ట్ ఆలయం యొక్క జాయింట్ కమిషనర్ డిప్యూటీ కమిషనర్ అసిస్టెంట్ కమిషనర్లకు పంపి ంచాలని పేర్కొన్నారు. కాగా గత పాలకవర్గం గడువు పూర్త యి సుమారు 20 నెలలు గడిచిన అనంతరం నోటిఫికేషన్ వచ్చింది. దీనికొరకు గాను ఆశాభహులు ఎదురుచూస్తున్నా రు. చైర్మన్ పదవి ఎవరికి వరించునో వేచి చూడాల్సిందే.






# సక్సెస్‌ఫుల్ టీచరమ్మ

తరగతి గదిలోనే దేశ నిర్మాణం జరుగుతుందనే సూక్తి ప్రతి బడిలోనూ కనిపిస్తుంది. కానీ, దేశాన్ని మార్చే విద్యాబోధన ఎక్కడా జరగడం లేదు. తరగతి గదుల్లో విద్యాబోధన మారితే దేశం మారుతుందని ఆశతో టీచింగ్ కెరీర్‌ని ఎంచుకున్నానంటున్నది ఈ యేటి ఫుల్ రైడ్ స్కాలర్‌షిప్ విజేత కృష్ణచైతన్య నరెడ్ల. ఈ ప్రోత్సాహకానికి ఎంపికైన ఇద్దరు భారతీయుల్లో ఆమె ఒకరు. 'ఉపాధ్యాయ వృత్తిలో నేర్చుకుంటూ నన్ను నేను మార్చుకున్నా.. కేంబ్రిడ్జ్, ఐబీ కరిక్యులమ్ చదివి విద్యావేత్తగా ఎదగాలనుకున్నా. నేర్చుకోవాలనుకున్నా.. ఆ ప్రయత్నంలో ఈ విజయం సాధించాను' అంటున్న సక్సెస్‌ఫుల్ టీచరమ్మ చెబుతున్న సక్సెస్ పాఠం ఇది!

మాది నిజామాబాద్.తోటివాళ్లంతా ఇంజినీరింగ్, మెడిసిన్ చదువుల ఒత్తిడితో ఇబ్బందులు పడుతున్న రోజుల్లో నాకు నచ్చిన కోర్స్‌లో చేరాను. మా అమ్మానాన్నల ప్రోత్సాహంతోనే సంతోషంగా చదువుకునే అవకాశం నాకు కలిగింది. నాన్న కోటేశ్వరరావు రేపల్లెలో నేచరోపతి డాక్టర్‌గా పని చేస్తున్నాడు. అమ్మ రత్నజ్యోతి గృహిణి. మా నాన్న నన్ను డాక్టర్ చేయాలని కోరుకునేవాడు. కానీ, దాన్ని నాపై రుద్దలేదు. పిల్లలు వాళ్ల ఆసక్తిని బట్టి చదవాలని కోరుకునే మనిషి ఆయన. ఇంటర్మీడియెట్ తర్వాత డిగ్రీ చదువుతానంటే.. హన్మకొండలోని ఓ ప్రైవేట్ డిగ్రీ కాలేజీలో చేర్పించారు.

సిలబస్‌లో లేని కాలేజీ పాఠం!: టీచింగ్ నా ప్యాషన్. మంచి ఎడ్యుకేటర్ కావాలన్నది నా లక్ష్యం. డిగ్రీ చదివేరోజుల్లో ఆ లక్ష్యం ఏర్పడింది. మాడిగ్రీ కాలేజీ ల్యాబ్‌లో సరైన సదుపాయాలు ఉండేవి కావు. అధ్యాపకులూ అందుబాటులో ఉండేవారు కాదు. అధ్యాపకుల్లో శ్రద్ధ, కళాశాలలో మౌలిక సదుపాయాలు ఉన్నప్పుడే విద్యార్థులు గొప్పగా నేర్చుకోగలుగుతారు. అద్భుతాలు సృష్టించగలుగుతారు. కానీ, మన విద్యాసంస్థలు విద్యార్థుల్ని పరీక్షల్లో పాస్ చేయించడం కోసమే పనిచేస్తున్నాయి.

చదువు ప్రతి వ్యక్తి జీవితాన్ని మలుపు తిప్పుతుంది. టీచర్ అద్భుతమైన భవిష్యత్ ఇవ్వగలడు. కానీ, మన టీచర్లకే ఆసక్తి లేకపోతే విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారదా? డిగ్రీలో నాకు ఎదురైన అనుభవాల వల్ల టీచర్ కావాలనుకున్నా! విద్యార్థులకు మంచి బోధన అందించాలనుకున్నా!

గార్డెన్ సిటీలో: ఎక్కువ మంది సాఫ్ట్‌వేర్, మేనేజ్‌మెంట్ వైపువెళ్తున్న రోజుల్లో నేను ఉపాధ్యాయ వృత్తి చేపట్టాలనే లక్ష్యంతో ఎ మ్మెస్సీబీఎడ్ చేయాలనుకున్నా. ఎమ్మెస్సీ బయోటెక్నాలజీ చదువు తానని చెబితే.. మానాన్న దేశంలో మంచి ఇన్‌స్టిట్యూట్‌లను ఎంక్వైరీ చేసి, బెంగళూరులోని గార్డెన్ సిటీలో చేరమని సలహా ఇచ్చాడు. అక్కడే పీజీ పూర్తి చేశాను. అక్కడ చదవడం వల్ల నేనుఈ ప్రపంచం గురించి మరింత విస్తృతంగా తెలుసుకోగలిగా. అంతర్జాతీయ సెమినార్లలో పాల్గొన్నాను. పేపర్ ప్రజెంటేషన్ ఇచ్చాను.

వాళ్లకు చెప్పడం దండగ: టీచింగ్ చేయాలనుకున్నాను కదా! అనుకున్నట్టే సివిల్ సర్వీస్ పోటీ పరీక్షలు రాసేవాళ్లకు జనరల్ సైన్స్ బోధించే అవకాశం వచ్చింది. ఢిల్లీలో ఓ శిక్షణ కేంద్రంలో ట్యూటర్‌గా జాయిన్ అయ్యాను. సివిల్స్‌కి సిద్ధమయ్యేవాళ్లకు ఎంతో జ్ఞానం ఉంటుందని, బాగా నేర్చుకోవాలనే తపనతో ఉంటారని ఊహించా. వాళ్లకు చెప్పడంద్వారా నాకు ఎన్నో సంగతులు తెలుస్తాయని ఆశించా! కానీ, వాళ్ల దగ్గర నేర్చుకునేందుకు ఏమీ లేదని కొన్నాళ్లకే అర్థమైంది. వాళ్లంతా ఐఐటీ, ఐఐఎంలలో చదివారనే గొప్ప పేరే! కానీ, ఏ విషయాలూ కొత్తగా నేర్చుకోవడానికి ఆసక్తి చూపేవాళ్లు కాదు. కొన్ని ఆలోచనలు ఫిక్స్ చేసుకొని ఉండేవారు. హేతుబద్ధంగా ఆలోచించే వాళ్లు కాదు. కొత్త ఆలోచనలను మనసులోకి రానిచ్చేవాళ్లు కాదు. నేర్చుకునే దశను దాటిపోయారన్నమాట! వాళ్లకు కేవలం ఫ్యాక్ట్స్ కావాలి. మార్కులు రావాలి. వాళ్లకు ఏం చెప్పినా దండగ అనిపించేది. ఆ వాతావరణం నాకు నచ్చలేదు. అందుకే సివిల్స్ కోచింగ్ వదిలిపెట్టాను. పిల్లలకు విద్యాబోధన చేయాలని బీఎడ్‌లో చేరాను. నేను టీచింగ్ స్టూడెంట్‌ని: మంథని అబ్బాయిని ప్రేమించాను. పెళ్లి చేసుకున్నాక.. కరీంనగర్ వచ్చాను. తను వాళ్ల ఫ్యామిలీ బిజినెస్ చూసుకుంటున్నాడు. నేను నా ఇష్టమేమిటో తనతో చెప్పాను. కరీంనగర్‌లోని ఆల్ఫోర్స్ హైస్కూల్లో బయాలజీ టీచర్‌గా చేరాను. అలాగే వైస్ ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు నిర్వర్తించాను. నేను ఏది కోరుకున్నానో అది దొరికిందన్న సంతోషం కలిగింది. ఆ తర్వాత పారమిత హెరిటేజ్ స్కూల్‌కి ప్రిన్సిపాల్‌గా వెళ్లాను. జ్ఞానానికి హద్దుల్లేవు. జీవితకాలమంతా నేర్చుకోవచ్చని నేను నమ్ముతాను. అప్పటి దాకా చెప్పిన స్కూల్స్‌లో ఎన్నో నేర్చుకున్నాను. ఈ అభ్యాసం ఒకచోట ఆగిపోవద్దు. జీవితకాలం కొనసాగించాలి. అందుకే, ఆరేండ్ల కిందట కేంబ్రిడ్జ్ ఇంటర్నేషనల్ సర్టిఫికేషన్ ఇన్ టీచింగ్ అండ్ లెర్నింగ్ కోర్సులో చేరాను. కేంబ్రిడ్జ్ కోర్స్ చదువుతున్నప్పుడు టీచర్ నుంచి విద్యావేత్తగా ఎదగాలనుకున్నాను. విద్యారంగంలో విస్తృతమైన అధ్యయనం కోసం విదేశాల్లో పనిచేయాలనుకున్నాను. ఆ మాట మా ఆయనకు చెబితే 'ఎందుకు' అని ప్రశ్నించలేదు. వెళ్లమని వెన్నుతట్టారు. నేను ఎక్కడికి వెళ్లినా నా కొడుకుని తీసుకెళ్తానని చెప్పాను. అందుకూ సమ్మతించారు. అలా మాల్దీవులకు వెళ్లాను. కొవిడ్ కాలంలో పిల్లలకు పాఠాలు చెబుతూ, ఆన్‌లైన్లో పద్దెనిమిది ఇంటర్నేషనల్ సెమినార్లలో పాల్గొన్నాను.

రైట్ వే..: ఐబీ కరిక్యులమ్ విద్యా విధానం గురించి తెలుసుకోవాలని పించింది. మంగోలియా రాజధాని ఉలాన్‌బాతర్‌లో ఉన్న ఒక ఐబీ కరిక్యులమ్ స్కూల్లో చేరాను. బయాలజీ ఎడ్యుకేటర్‌గా పాఠాలు చెబు తూనే హెడ్ ఆఫ్ యూనివర్సిటీ అండ్ కెరీర్ కౌన్సెలర్‌గా బాధ్యతలు చేపట్టాను. ఈ అవకాశాన్ని ఉపయోగించుకుంటూ నేర్చుకుంటూనే ఉన్నాను. ఈ క్రమంలో అమెరికాలోని న్యూమెక్సికో పబ్లిక్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ నాకు 'ప్రొఫెషనల్ ఎడ్యుకేటర్ సర్టిఫికెట్ ఆఫ్ లైసెన్స్' ఇచ్చింది. అమెరికాలో టీచ్ చేసేందుకు ఇది అనుమతిస్తుంది. నేను ఎదిగాను. ఇంకా ఎదుగుతున్నాను. విద్యా విషయంలో నేర్చుకునేందు కు ఎన్నో దారులున్నాయి. మాస్టర్స్ ఇన్ అడ్వాన్స్‌డ్ టీచింగ్ అండ్ లెర్నింగ్ చదవాలనుకున్నాను. దానికోసం ఫుల్ రైడ్ స్కాలర్‌షిప్ కోసం దరఖాస్తు చేశాను. ప్రపంచవ్యాప్తంగా లక్షలమందికి పైగా ఐబీ ఎడ్యుకేటర్స్ దీనికి దరఖాస్తు చేసుకున్నారు. ఉపాధ్యాయ వృత్తిలోకి ఎందుకు వచ్చారు? వృత్తి అనుభవం, ఫెలోషిప్ ద్వారా విద్యారంగంలో మార్పు తీసుకురావడానికి ఏం చేస్తారు? ఎలా సాధ్యం? అనే అంశాలతోపాటు, ఇప్పటి వరకు విద్యా బోధనలోని అనుభవాలను విశ్లేషిస్తూ ఆర్టికల్ రాయాలి. నేను పుట్టిన విద్యావ్యవస్థలో తీసుకురావాల్సిన మార్పులేమిటి? అవి ఎలా తీసుకురావాలనుకుం టున్నానో చక్కగా రాశాను. అందుకే ఈ ఫెలోషిప్‌కి నన్ను ఎంపిక చేశారు. డబ్బు మంది విజేతల్లో నేనున్నాను. మన దేశం నుంచి ఇద్దరే దీనికి ఎంపికయ్యారు. తెలుగువారిలో నేనొక్కదాన్నే! ఈ ప్రోత్సాహం నా ప్రయాణాన్ని మరింత గొప్పగా మలుస్తుందని విశ్వసిస్తున్నాను.

ఫెయిల్యూర్ టీచర్స్ భయపెడతారంతే!: మన దేశంలో ఎన్నో రకాల పనుల్లో ఫెయిలైన తర్వాత టీచర్ వృత్తిలోకి వచ్చినవాళ్లు కనిపిస్తారు. కానీ, విదేశాల్లో టీచర్‌గా ఫెయిలైతే ఇతర వృత్తుల్లో అవకాశాలు వెతుక్కుంటారు. ఇండోనేషియాలో నా కొలీగ్స్ టీచర్‌గా ఫెయిలైతే సాఫ్ట్‌వేర్, సైకాలజీ కౌన్సెలర్ ప్రొఫెషన్‌లోకి మారిపోయారు. మన దగ్గర పరిస్థితులు భిన్నంగా ఉన్నాయి. బతకలేక బడిపంతులు అన్నట్టే ఉంటుంది ఇక్కడ. చాలామంది ఉపాధ్యాయులు 'నేను ఫెయిల్ అయ్యాను'అనే భావనలో ఉంటున్నారు. ఆ ఆలోచన ఉంటే.. పిల్లలకు ఏమీ చెప్పలేరు. 'మీరు చదవకపోతే నాలాగే టీచర్ అవుతారని' విద్యార్థులను మందలిస్తుంటారు. వాళ్లు చేస్తున్న వృత్తిపై వారికి ఎలాంటి భావన ఉందో ఈ మాటతో తెలుస్తున్నది! మంగోలియాలో ఒకమ్మాయి బయోకెమిస్ట్ అవ్వాలనుకునేది. నన్ను చూసి టీచర్ కావాలనుకుంది. అమెరికాలో మంచి యూనివర్సిటీలో చేరింది. 'మీరే నాకు ఇన్‌స్పిరేషన్' అంటూ లెటర్ రాసింది.

# కార్యకర్తలకు లోకేశ్ కిక్..



**కాకినాడ,తెలంగాణ దిశ :**తెలుగుదేశం పార్టీని మూడు రకాలుగా చూడాలి. ఒకటి ఎన్టీ రామారావు హయాంలో.. పార్టీ ఆవిర్భావం నుంచి 1995 వరకూ ఎన్టీఆర్ మాట వేదంగా ఉండేది. పార్టీ క్యాడర్ కు ఆయన మాటలు పూర్తి స్థాయిలో మత్తు నిచ్చేవి. ఆయన డైలాగులతో, హావభావాలతోనే ఆంధ్రప్రదేశ్ లో తొలిసారి పార్టీ పెట్టి ఎనిమిది నెలల్లో అధికారంలోకి తెచ్చిన చరిత్రను గడించారు. అయితే తర్వాత ఆయన శకం పూర్తయిన తర్వాత ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు 1995 నుంచి వచ్చారు. చంద్రబాబు నాయుడు ఆచితూచి వ్యవహరించేవారు. అధికారంలో ఉన్నప్పుడు క్యాడర్ మనసులో ఉన్నది గుర్తించలేకపోయేవారని, అధికారంలో లేనప్పుడు మాత్రం ఆయనకు కార్యకర్తలు గుర్తుకు వచ్చేవారని ఇప్పటికీ పార్టీలో నేతలు అంటుంటారు.1995 నుంచి 2024 వరకూ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా, పార్టీ అధినేతగా ఆయన నాలుగు సార్లు తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తెచ్చారు. చంద్రబాబు నాయుడు స్వయం శక్తితో ఎదిగిన నేత. తన వ్యూహాలు, రాజకీయ ఎత్తుగడలతో ఎన్టీఆర్ స్థాపించిన పార్టీని ఇప్పటి వరకూ లాక్కుని వచ్చారంటే ఆయన శ్రమ ఫలితమే. నందమూరి వారసులకు పార్టీ చిక్కి ఉంటే ఏమయి పోయి ఉండేదో తెలియదు కానీ, చంద్రబాబు చేతిలో పార్టీ మూడు పువ్వులు, ఆరు కాయలుగా వర్ధిల్లిందని అనేవారు ఇప్పటికీ సీనియర్ నేతలున్నారు. ప్రతి ఎన్నికకు తన వ్యూహాన్ని మా రుస్తూ.. ఎక్కడ తగ్గాలో.. ఎక్కడనెగ్గాలో తెలిసిన నేత చంద్రబాబు నా యుడు అని వేరే చెప్పాల్సిన పనిలేదు. కానీ ఆయన సాఫ్ట్ కార్నర్ సీనియర్ నేతలకు నచ్చుతుందేమో కానీ యువనేతలకు, క్యాడర్ కు నచ్చదుఇక పార్టీ అధినేతగా చంద్రబాబు నాయుడు ఉన్నప్పటికీ, ముఖ్యమంత్రిగా ఆయన కొనసాగుతున్నప్పటికీ ప్రస్తుతం మాత్రం పార్టీలో, ప్రభుత్వంలో లోకేశ్ మాట చెల్లుబాటు అవుతుంది. యువగళం పాదయాత్రతో కార్యకర్తల మనోభావాలను తెలుసుకున్న చినబాబు అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు పరుస్తున్నారు. ముఖ్యంగా రెడ్ బుక్ నుంచి నిన్న మొన్నటి పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నిక వరకూ లోకేశ్ ఆదేశాలే పార్టీకి హైప్ తెచ్చాయని చెప్పాలి. గత ప్రభుత్వంలో తాము అనుభవించిన ఆవేదనను చినబాబు తీర్చేస్తున్నారని క్యాడర్ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. నాడు అధికారంలో ఉన్నప్పుడు తమపై చెలరేగిన నేతలను అరెస్ట్ చేయించడంలో చినబాబు ఆదేశాల వల్లనే జరిగిందని బలంగా క్యాడర్ నమ్ముతుంది. అందుకు తగ్గట్లుగానే లోకేశ్ కూడా ఎక్కడకు వెళ్లినా క్యాడర్ తో మమేకమవుతున్నారు. గత ప్రభుత్వంలో తమ పార్టీ నేతలకు, క్యాడర్ కు అన్యాయం చేసిన వారిని వదలడం లేదు. వారు అధికారులు కావచ్చు. ప్రజాప్రతినిధులు కావచ్చు. కత్తికి .. కత్తి.. కేసుకు.. కేసు అన్న రీతిలో ఆయన బదులివ్వడం పసుపు పార్టీ క్యాడర్ లో మంచి హుషారును ఇస్తుంది. అంతేకాదు ఫుల్లు కిక్కుకూడా ఇస్తుంది. అందుకే చినబాబు లోకేశ్ క్యాడర్ గురించి చేసే ఏ ఆలోచనలోనూ వెనుకంజ వేయడం లేదు. ఒకరకంగా చెప్పాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రిగా బిజీగా గడుపుతున్నప్పటికీ పార్టీ బాగోగులను, క్యాడర్ సంక్షేమాన్ని మాత్రం లోకేశ్ పట్టించుకుంటున్నారని సోషల్ మీడియాలో కూడా పెద్దయెత్తున ఆయనను ప్రశంసిస్తూ పోస్టింగ్ లు కనిపిస్తున్నాయి. మొత్తం మీద నారా లోకేశ్ ప్రత్యర్థులను తొక్కి నార తీస్తున్నాడన్న సంతోషం మాత్రం తెలుగు తమ్ముళ్లలో ఉంది.

## ప్రకాశం బ్యారేజి వద్ద ప్రమాద హెచ్చరిక


**విజయవాడ,తెలంగాణ దిశ :**కృష్ణా, గోదావరి నదులకు వరద ప్రవాహం పెరిగింది. ప్రకాశం బ్యారేజి వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక కొనసాగుతున్నదని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండి ప్రఖర్ జైన్ పేర్కొన్నారు. ప్రస్తుత ఇన్ ఎలో, ఔట్ ఎలో 4.92 లక్షల క్యూసెక్కులుగా ఉంది. గోదావ రిలో నీరు ప్రవహిస్తున్నది. భద్రాచలం వద్ద నీటిమట్టం 42.2అడు గులు ఉండగా, ధవళేశ్వరంలో కాటన్ బ్యారేజి వద్ద ఇన్ ఎలో, ఔట్ ఎలో 7.38లక్షల క్యూసెక్కులుగా ఉంది. ప్రభావిత ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలని జిల్లా అధికార యంత్రాంగం హెచ్చరించింది. సహాయక కార్యకలాపాలకు రూ.16 కోట్లు-మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. రక్షణ చర్యలకు ఎస్డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధం చేశారు. కృష్ణా, గోదావరి నదిపరీవాహక లంక గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

# ఉత్తరాంధ్ర నేతలు మౌనమే సమాధానం!

కాకినాడ : వైసీపీ మొన్నటి ఎన్నికల్లో ఓటమి పాలయిన తర్వాత ప్రజల్లోకి వెళ్లాలన్న స్పృహ నేతలకు కొరవడిందనే చెప్పాలి. ముఖ్యంగా ఉత్తరాంధ్ర నేతలు అస్సలు పార్టీ ఒకటి ఉన్నట్లు వారు గమనిస్తున్నట్లు లేదు. బయటకు రావడం లేదు. ఐదేళ్లు వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు పెత్తనంతో పాటు ఆధిపత్యం వహించిన నేతలు ఇప్పుడు కనుచూపు మేరలో కనిపించడం లేదు. ఇందులో మంత్రి పదవులు వెలగబెట్టిన వారు సయితం కనిపించకుండా పోయారు. వారు లేరు.. వీరు లేరు. ఉత్తరాంధ్ర నేతలంతా ఒక తాటిపైన నడుస్తున్నట్లు కనపడుతుంది. ప్రభుత్వానికి వ్యతిరేకంగా పార్టీ ఇచ్చిన పలు ఆందోళన కార్యక్రమాలకు కూడా వీరు దూరంగా ఉండటం చర్చనీయాంశమైంది. ఉత్తరాంధ్ర వైసీపీలో సీనియర్ నేతలకు కొదవలేదు. మాటలు మాట్లాడే లీడర్లకు కూడా కొరత లేదు. ఎందుకంటే తమ్మినేని సీతారాం, ధర్మాన ప్రసాద్, ధర్మాన కృష్ణదాస్, పాముల పుష్ప శ్రీవాణి వంటి నేతలు ఉత్తరాంధ్రలో ఉన్నారు. ఇందులో తమ్మినేని సీతారాం శాసనసభ స్పీకర్ గా వ్యవహరించారు. మిగిలిన ధర్మాన ప్రసాద్, ధర్మాన కృష్ణదాస్, పాముల పుష్ప శ్రీవాణి మంత్రులుగా వ్యవహరించారు. అయితే కూటమి ప్రభుత్వం ఏర్పాటయి పథ్నాలుగు నెలలు గడుస్తున్నా ఈ నేతలు మాత్రం బయటకు రావడం లేదు. ఇందులో పాముల పుష్ప శ్రీవాణి అప్పుడో ఇప్పుడో కనిపించి వెళుతున్నారు తప్పించి యాక్టివ్ గా మాత్రం లేరు. మిగిలిన నేతలు మాత్రం అస్సలు సీన్ పైకి రావడమే మానేశారు. ఉత్తరాంధ్రకు చెందిన మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ ఎమ్మెల్సీగా ఉండటంతో పాటు శాసనమండలిలో ప్రధాన ప్రతిపక్ష నేతగా ఉండటంతో ఆయన గొంతు ఒక్కటే వినిపిస్తుంది.

బొత్స పాపం.. రోజూ మీడియాతో మాట్లాడుతున్నప్పటికీ ఆయన అధికార పార్టీపై చేస్తున్న ఆరోపణలు, విమర్శలు పెద్దగా జనంలోకి వెళ్లడం లేదు. మరో మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ కూడా కొంత యాక్టివ్ గానే కనిపిస్తున్నారు. అంతే తప్పించి సీనియర్ నేతలు మాత్రం మొహం చాటేసినట్లే కనిపిస్తుంది. ధర్మాన వంటి వారు విమర్శలకు దిగితే క్షేత్రస్థాయిలోకి వెళ్లే అవకాశమున్న ఆ ఛాన్స్ ప్రసాదరావు ఇవ్వడం లేదు. ఇప్పుడే జనంలోకి వచ్చి ప్రయోజనం ఏముందని భావించారో? అనవసరంగా వివాదంలో చిక్కుకుని కేసుల్లో ఇరుక్కోవడం ఎందుకనో? కానీ ఉత్తరాంధ్ర నేతలు మాత్రం పెద్దగా యాక్టివ్ గా లేకపోవడం పార్టీలో చర్చనీయాంశమైంది

## మొబైల్ ఫోరెన్సిక్ వాహనం ప్రారంభించిన రామగుండం పోలీస్ కమిషనర్



**గోదావరిఖని,తెలంగాణ దిశ :** నేరానికి సంబంధించి సంఘటన స్థలంలో నిందితు లను గుర్తించడంతో పాటు సాక్ష్యాధారాలను సేకరించే ఫోరెన్సిక్ విభాగాన్ని మరింత బలోపేతం చేస్తూ తెలంగాణ రాష్ట్ర ఫోరెన్సిక్ విభాగం రామగుండం పోలీస్ కమిషనరేట్ నూతనంగా మొబైల్ ఫోరెన్సిక్ వాహనాన్ని అందజేసారు. ఈ వాహనాన్ని రామగుండం పోలీస్‌కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ రామగుండం పోలీస్ కమి షనరేట్ కార్యాలయములో పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.... ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని, అత్యాధునిక పరికరాలతో రూపొందించబడిన ఈ మొబైల్ ఫోరెన్సిక్ వాహనాని రామగుండం కమిషనరేట్ పోలీ సులకు మరింత మెరుగైన సేవలందించనున్నది. ఇకపై ఎద్కైనా నేరం జరిగిన ప్రదేశానికి ఫోరెన్సిక్, ఫింగర్ ప్రింట్ అధికారులు, సిబ్బంది ఈ మొబైల్ ఫోరెన్సిక్ వాహనంలో చేరుకోని సంఘటన జరిగిన స్థలం నుండి రక్తమరకలు, వ్రేలిముద్రలతో ఇతర సాక్ష్యాదా రాలను సేకరింఈ మొబైల్ వాహనంలో ఏర్పాటు చేసిన ఆధునిక పరికరాలతో పరీక్షలను నిర్వహించిసంబంధిత దర్యాప్తు అధికారికి ప్రాథమిక సాక్ష్యాధారాలను అందజేయడం జరుగుతుందని. రామగుండం పోలీస్ కమిషనర్ తెలియజేసారు. ఈకార్యక్రమ ములో స్పెషల్ బ్రాంచ్ ఏసిపి మల్లారెడ్డి, ఏ ఓ శ్రీనివాస్, ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్, ఏ. రాము, అసిస్టెంట్ డైరెక్టర్ ఆర్ ఎఫ్ ఎస్ ఎల్ మంచిర్యాల్, ఇన్స్పెక్టర్ లు రవీందర్, చంద్రశేఖర్ గౌడ్, ఆర్ఐలు దామోదర్, మల్లేశం, ఆర్ ఎస్ఐ ప్రవీణ్ కుమార్, సిసి హరీష్ తో ఇతర పోలీస్, క్లూస్ టీమ్, సిబ్బంది పాల్గొన్నారు.

# వరదలు.. అప్రమత్తమే మేలు



హైదరాబాద్,తెలంగాణ దిశ: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో ఉభయ తెలుగు రాష్ట్రాల్లో వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు చెరువులు, కాలువలు, వాగులు పొంగి ప్రవహిస్తున్నాయి. కృష్ణా, గోదావరి నదులు పొంగి ప్రవహిస్తున్నాయి. ప్రజలు అన్ని విధాలా అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది. రాష్ట్ర వ్యాప్తంగా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తున్నాయి. మరో 48 గంటలపాటు వర్షాలు కురుస్తాయని విశాఖపట్టణంలోని వాతావరణ శాఖ ఆదేశా ల మేరకు ఎపి విపత్తుల నిర్వహణ సంస్థ ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ అల్పపీడన ప్రభావంతో గతమూడురోజులుగా భారీ నుంచి అతిభారీ వర్షాలు పడుతున్న విషయం తెలిసిందే. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో నదులు, చెరువులు, వాగులు, వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. రాష్ట్రంలోని అన్ని ప్రధాన నగరాలతోపా టుగా పట్టణాలు, నగర పంచాయతీల పరిధిలోని మురికివాడలు, లోతట్టు ప్రాంతాల్లోకి నీరు చేరింది. మురుగునీరు పొంగిపొర్లుతుం డటంతో తాగే మంచినీరు కలుషితమయ్యే ప్రమాదం పొంచివుంది. ఈ క్రమంలో రోజువారీ కార్యక్రమాలను నిర్వహించుకోవటానికి ప్రతిఒక్కరూ ఇంటి నుంచి బయటకు వెళ్లటం తప్పదు. ఇలాంటి పరిస్థితుల్లో కొన్ని జాగ్రత్తలు తీసుకోవటం ద్వారా వర్షంలో బయటకు వెళ్లినా తడవకుండా ఉంటారు.

**వ్యాధుల పట్ల అప్రమత్తం:**

వర్షాలు కురిసే సమయంలో ఎక్కువగా తడిస్తే అనారోగ్య సమస్యలు దాపురించే ప్రమాదం ఉంది. కొన్ని చిన్న జాగ్రత్తలు తీసుకుంటే ఎలాంటిరోగం మనల్ని దరిచేరకుండా ఉంటుందని ఆరోగ్య నిపుణు లు సూచిస్తున్నారు. వర్షాల సమయంలో వైరల్ ఇన్ఫెక్షన్లను అరికట్టడంలో సహాయపడే కొన్ని జాగ్రత్తలు ఇవే..

ఎక్కువగా వర్షంలో తడవకుండా ఉంటేచాలా వరకూ కొన్ని రకాల వ్యాధుల నుంచి బయటపడొచ్చు. జలుబు, దగ్గు, చిన్నపాటి జ్వరం వస్తూ ఉంటాయి. ఇలాంటప్పుడు కాచి చల్లార్చిన నీటిని తాగుతూ ఉండాలి. ఎలాంటి పరిస్థితుల్లో మంచినీటిని డైరెక్ట్‌గా తీసుకోవడం మంచిది కాదు. వంట చేయడానికి ముందు కూరగాయలు, తినే ముందు పండ్లను బాగా కడగాలి. దుమ్ము, ధూళి, హానికరమైన బ్యాక్టీరియాకు ఇవి గురవుతూ వైరల్ ఇన్ఫెక్షన్‌లను కల్గిస్తాయి. వేడివేడి ఆహార పదార్థాలను ఎక్కువగా తీసుకోవాలి. నిల్వవుంచిన ఆహార పదార్థాలను తింటే ఇన్‌ఫెక్షన్ వచ్చి రోగ నిరోధక శక్తి తగ్గే అవకాశం ఉంటుంది. బయట ఆహారాన్ని తినటం మానేయాలి. కట్ చేసిన పండ్లను వెంటనే తినేయాలి. నీరు నిల్వవుండకుండా మీ చుట్టూ ఉండే పరిసరాలను శుభ్రంగా ఉంచుకోండి. కొంత వరకు వైరల్ ఇన్ఫెక్షన్లను నివారించొచ్చు.

భోజనానికిముందు, తర్వాత వేడి నీళ్లతో చేతులు కడుక్కోండి. దగ్గు,జలుబుతో బాధపడుతుంటే మీ ఆహారం, పానీయాలను ఎరితోనూ పంచుకోవద్దు. వ్యాధి సోకిన వ్యక్తి నుంచి ఆరోగ్యకరమైన వ్యక్తిగా మారడానికి కొన్ని సూక్ష్మక్రిములు మాత్రమే అవసరం. శీతల పానీయాలు తీసుకోవడం మంచిది కాదు. రోగ నిరోధక శక్తిని పెంచే ఆహారాలను తీసుకోవాలి.

**ఇవి పాటించండి:** ప్రయాణాలను వాయిదా వేసుకోవడం ఉత్తమం. వరద ప్రవాహాన్ని దాటేందుకు ప్రయత్నించరాదు. వర్షం వస్తున్నప్పుడు చెట్ల కింద ఉండరాదు. వర్షంలో తడవడం, చిన్నపిల్లలు వర్షంలో ఆడకుండా చూసుకోవాలి. విద్యుత్ స్థంభాలు, నియంత్రికలు,వైర్లు,మోటార్ల వద్ద జాగ్రత్తగా ఉండాలి. తడిచిన విద్యుత్ స్తంభాల సపోర్ట్‌వైర్, విద్యుత్ ఉపకరణాలను తాకరాదు. బట్టలు ఆరేసుకునే తీగకు విద్యుత్‌వైర్లు కలపరాదు. ట్రాన్‌ఫార్మర్ల వద్ద శబ్దంవస్తే వెంటనే విద్యుత్‌శాఖకు తెలియజేయాలి. వర్షాలు పడుతున్న సమయంలో విద్యుత్ మోటార్లు ఆన్ చేయరాదు.

గృహాల్లో అతుకులు లేని సర్వీసు వైర్లు మాత్రమే ఉపయోగించాలి. తెగిపడిన, వేలాడుతున్న తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ తీగలను తాకరాదు.విద్యుత్ మరమ్మతుల కోసం సంబంధిత సిబ్బందికి సమాచారం అందించాలి. విద్యుత్‌షాక్‌కు గురైన వ్యక్తిని ముట్టుకోవద్దు. వ్యవసాయ పంపుసెట్లను, స్టార్టర్లను విధిగా ఎర్త్ చేయాలి. విద్యుత్‌శాఖ సిబ్బందిని సంప్రదించి వారి సేవలను పొందాలి.

**తీర ప్రాంతాల్లో మరింత అప్రమత్తం:** రాష్ట్రంలోని నదీ, సముద్ర తీరాల్లోని ప్రజానీకం మరింత అప్రమత్తంగా ఉండాలి. వరద ఉధృతి గురించి వాతావరణ శాఖ సూచించే హెచ్చరికలను అమలు చేయాలి. ఆకస్మిక వరద గురించి తెలుసుకోండి. ముంపు ప్రాంతాల్లోకిప్రవేశించొద్దు. మీ ఇంటి డ్రెయినేజీ వ్యవస్థను శుభ్రంగా ఎలాంటి అడ్డంకులు లేకుండా ఉంచండి. ఎలక్ట్రికల్ గాడ్జెట్లు, మెషినరీని అన్‌ప్లగ్ చేయండి..నీటికి దూరంగా ఉంచండి.



## వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**జయశంకర్,తెలంగాణ దిశ :** వర్షాల నేపథ్యంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని భూపాలపల్లి ఎమ్మె ల్యే గండ్ర సత్యనారాయణ రావు సూచించారు. భూపాల పల్లిమండ లం కమలాపూర్ గ్రామంలో వర్షాలతో దెబ్బతిన్న పెద్ద చెరువు కట్ట, మత్తడి పారే రోడ్డు ప్రాంతాన్ని ఎమ్మెల్యే గ్రామ నా యకులు, రైతులతో కలిసి పరిశీలించారు. అనంతరం భూపాల పల్లి మం జూరు నగర్ లోని ఎమ్మెల్యే గారి క్యాంప్ కార్యాలయంలో ఇరిగేషన్, పీఆర్‌శాఖల అధికారులతో ఎమ్మెల్యే సమీక్షా సమా వేశం నిర్వహించారు. కమలాపూర్ గ్రామ రైతుల కోసం గొల్లబుద్దా రం దేవాదుల ప్రాజెక్టు నుండి కమలాపూర్ సాగు నీటి అవసరాల పనులను త్వరితగతిన ప్రారంభించి,పూర్తి చేసి రైతుల సాగునీటి అవసరాలను తీర్చాలన్నారు. దీంతో, పరిసర గ్రామాలైన రాంపూర్, చికెన్ పల్లి గ్రామాల రైతులకు లబ్ది కలుగుతుందన్నారు. వర్షాల నేపథ్యంలో నియోజకవర్గంలోని అన్ని గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు అందుబాటులో ఉండాలన్నారు.

## గిన్నిస్ కార్డుల్లో ఆవిష్కరణ ఆంధ్ర

**అమరావతి,తెలంగాణ దిశ :** ఏపీలో నిర్వహించిన 'ఆవిష్కరణ ఆంధ్ర'కార్యక్రమం గిన్నిస్ రికార్డు సృష్టించింది. ఆన్‌లైన్‌లో 24గంటల్లో అత్యధిక మంది పారిశ్రామికవేత్తలు పేర్లు నమోదు చేసుకున్నారు. 1.67 లక్షల మంది దరఖాస్తు చేసుకోవడంతో ప్రపంచ రికార్డు లభించింది. రికార్డు సర్టిఫికేట్‌ను గిన్నిస్ బుక్ ప్రతినిధులు సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్‌కు అందించారు. ఆవిష్కరణ ఆంధ్రపై నేతలు, పారిశ్రామికవేత్తలు ప్రతిజ్ఞ చేశారు. ప్రతీ కుటు-ంబం నుంచి ఒక పారిశ్రామికవేత్తను తయారుచేసే దిశగా కృషి చేస్తామని చంద్రబాబు, లోకేశ్, పారిశ్రామికవేత్తలు ప్రతిజ్ఞ చేశారు.

# ఫ్యూచర్ సిటీటూ అమరావతి

**హైదరాబాద్,తెలంగాణ దిశ:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించనున్న ఫ్యూచర్ సిటీని.. వచ్చే వెయ్యేళ్ల అవసరాలను తీర్చేలా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నేపథ్యంలోనే ఫ్యూచర్ సిటీ నుంచి ఏపీలోని అమరావతికి మధ్య 8 లైన్ల గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మించాలని నిర్ణయించింది. ఈ నిర్మాణం పూర్తయితే హైదరాబాద్ నుంచి విజయవాడ మధ్య 70 కిలోమీటర్ల దూరం తగ్గనుంది. ఇక వీటితో పాటు ఫోర్త్ సిటీని మచిలీపట్నంలోని బందరు పోర్టుకు అనుసంధానించాలని నిర్ణయించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టు రాష్ట్ర భవిష్యత్తును మార్చబోతోందని నిపు ణులు అంటున్నారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని, రాబోయే 1000 సంవత్సరాల వరకు అనువైన నమూనా నగరంగా దీనిని రూపొందిం చాలని ప్రభుత్వం ప్రణాళికలు వేస్తోంది. ఈ క్రమంలో.. ఫ్యూచర్ సిటీని ఆంధ్రప్రదేశ్‌లోని అమరావతితో అను సంధానించడానికి 8 లైన్ల గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మించాలని నిర్ణయించింది. ఈ రహదారి నిర్మాణం వల్ల హైదరాబాద్, విజ యవాడ మధ్య దూరం సుమారు 70 కిలోమీటర్ల వరకు తగ్గుతు ందని అంచనా వేస్తున్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక.. రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్‌ఆర్‌ఆర్), రీజినల్ రింగ్ రైల్, ఫ్యూచర్ సిటీ వంటి భారీ ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి పెట్టింది.

ఈ ప్రాజెక్టులను సముద్ర ఓడరేవులతో అనుసంధానిస్తే.. జాతీయ మరియు అంతర్జాతీయ వాణిజ్యం పెరగడంతో పాటు బహుళజాతి సంస్థలు, పెట్టుబడిదారు లను ఆకర్షించడం సులభమవుతుందని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. అందులో భాగంగానే.. ఫ్యూచర్ సిటీని ఏపీలోని మచిలీపట్నం పోర్టుతో అనుసంధానించాలని అధికారులు నిర్ణయించారు. దీనికి సంబంధిం చిన ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వానికి సమర్పించారు.

ఆర్‌ఆర్‌ఆర్ వెంట రెండు డ్రైపోర్టులను ఏర్పాటు చేయాలని కూడా ప్రభుత్వం యోచిస్తోంది. వీటిని మెదక్, చౌటుప్పల్ లేదా ఖమ్మం వద్ద నిర్మించే అవకాశాలను పరిశీలిస్తున్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్లకు చేర్చాలన్న లక్ష్యంతో.. తెలంగాణ రైజింగ్-2047 విజన్ పాలసీ డాక్యుమెంట్‌ను ప్రభుత్వం సిద్ధం చేస్తోంది. ఈ పత్రంలో రాష్ట్రాన్ని కోర్ అర్బన్, సెమీ అర్బన్, గ్రామీణ ప్రాంతాలుగా విభజించి..

వాటిని వరుసగా సర్వీస్, ఇండస్ట్రీయల్, వ్యవసాయ కేంద్రాలుగా అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు రచించింది.

ఈ డాక్యుమెంట్‌ను వచ్చే డిసెంబర్ 9న విడుదల చేయనున్నట్లు తెలుస్తోంది.ఆరోజు కాంగ్రెస్ నాయకురాలు సోనియా గాంధీ జన్మదినం కావడ ంతో ఈ ప్రకటనకు ప్రాధాన్యత లభించింది.

# భారీ వర్షాలు.. : ప్రయాణాలు మానుకోవాలి






**జయశంకర్ భూపాలపల్లి,తెలంగాణ దిశ:** వర్షాల కారణంగా వాగులు, వంకలు పొంగిపొర్లుతున్న నేపథ్యంలో ప్రజలు నీరు పారుతున్న రహదారుల పై ప్రయాణాలు చేయకుండా పటిష్ట నియంత్రణ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మహా ముత్తారం మండలంలోని ముత్తారం-యామనపల్లి కేశవాపూర్-పెగడపల్లి గ్రామాల మధ్య ప్రవహిస్తున్న పెద్దవాగు ప్రాంతాన్ని పరిశీలించారు.

ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, సంబంధిత శాఖల అధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితులను పర్యవేక్షిస్తూ అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు.

పొంగుతున్న వాగులపై ప్రజలు ప్రయాణాలు చేయకుండా ట్రాక్టర్లుతో భారీకేండింగ్ ఏర్పాటుతో పాటు రెవెన్యూ, పోలీస్, పంచాయతి శాఖ ల అధికారులు పర్యవేక్షణ చేయాలని స్పష్టం చేశారు. వర్షాలు పూర్తిగా తగ్గుముఖం పట్టే వరకు యంత్రాంగం, ప్రజలు అప్రమత్తం గాఉండాలని ఆదేశించారు.

వాగుల్లోచేపలు పెట్టేందుకు ప్రజలు వెళ్ళొద్దని సూచించారు. రహదారిపైనీళ్లు పారుతున్నం దునప్రజలరా వాణాఏవిధముగా చేస్తున్నారనిపంచాయతి రాజ్,ఆర్ అండ్ బి అ ధికారులను అడిగి తెలుసుకున్నారు. అజాంనగర్ మీదుగావెళ్తున్నారని ప్రయాణం చేసేందుకు ఎలాంటి ఇబ్బందులు లేవని అధికారులు తెలిపారుఈకార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్,ఎంపిడిఓఎం శ్రీ నివాసరా వు,ఆర్ అండ్‌బిఈఈ రమేష్,పీఆర్ డిఈ రవీందర్,ఎంఈఓ రవీందర్ రెడ్డి, వ్యవసాయ శాఖ ఏఓ అనూష తదితరులు పాల్గొన్నారు.



## రైతులకు సరిపడా యూరియా నిల్వలు

**-మంథని మండలంలో రెండు చెక్ పోస్ట్ లు ఏర్పాటు**

**-మంథని వ్యవసాయ సహాయ సంచాలకులు అంజని మిశ్రా**

**మంథని,తెలంగాణ దిశ:** మంథని మండలంలోని అగ్రికల్చర్ సొసైటీ,ప్రైవేట్ దుకా ణాలలో కలుపుకొని యూరియా నిల్వలు రైతులకు సరిపడా అందు బాటులో ఉన్నాయని మంథని వ్యవసాయ సహాయ సంచాలకులు అంజనిమిశ్రా తెలిపారు. ఈ సందర్భంగా అమెమాట్లాడుతూ మం డలంలో ప్రస్తుత యూరియా నిల్వలు 90.31 టన్నులు ఉన్నాయని తెలిపారు. జిల్లా కలెక్టర్ఆదేశాల మేరకు మంథని మండలంలో రెండుచెక్ పోస్ట్‌లు అడవి సోమనపల్లి మరియు సుందిళ్లలో ఏర్పా టు చేయడం జరిగిందన్నారు. ప్రస్తుత వాతావరణాన్ని దృష్టిలో పెట్టుకొని రైతులు యూరియా వాడాలని సూచించారు.

# రోడ్కెక్కుతున్న రైతులు..?

**హైదరాబాద్,తెలంగాణ దిశ:**రాష్ట్రం ప్రస్తుతం యూరియా సంక్షోభంలో చిక్కుకుం ది. విస్తారం వర్షాలు పడుతున్న ఈ సమయంలో రైతులు యూరియా కోసం చెప్పులరిగేలా తిరుగుతున్నారని, వ్యాపారస్తులు సైతం కృత్రిమ కొరత సృష్టించే అవకాశాలున్నందున రైతులు ఆ ందోళన చెందుతున్నారు. రాష్ట్రానికి కేటాయించాల్సిన వాటా కే టాయించే విషయంలో కేంద్రం అనుసరిస్తున్న విధానాల్ని ఎండ గడుతూ, ఒకవైపు రాష్ట్రానికి చెందిన కాంగ్రెస్ ఎంపీలు ఢిల్లీలో కేంద్రంపై ఒత్తిడి తీసుకో వచ్చే పనిలో ఉండగా, రాష్ట్రంలో అధి కారపార్టీ ఎమ్మెల్యేలు అసెంబ్లీ వద్ద సీఎల్పీ మీడియా పాయింట్ వద్ద ప్రెస్ మీట్ పెట్టీ రాష్ట్రం నుంచి ప్రతినిధి వహిస్తున్న కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డితో పాటు బీజేపీ ఎంపీలపై విరుచుకుపడుతున్నారు. రాష్ట్రానికి తీసుకురావాల్సిన యూరియా కేటాయింపులను తీసుకురావడంలో విఫలమయ్యారని, రైతుల బాధలు పట్టించుకోవడం లేదని విమర్శలకు దిగుతున్నారు. మరో వైపు ప్రస్తుత పరిస్థితిని అంచనా వేస్తూ యూరియా నిల్వలను ఏవిధంగా ఉపయోగించుకోవాలని విషయాలపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి కే.రామ కృష్ణరావుతో కలిసి కలెక్టర్లతో హుటాహుటిన వీడియో కాన్ఫరెన్స్ ఏర్పాటు చేయడంతో పరిస్థితి ఎంత దారుణంగా ఉందోఅర్థం చేసుకోవచ్చు.జూలై, ఆగస్టు నెలలో మంచి వర్షాలు కురువడం వల్ల రాష్ట్రంలో వరి, పత్తి, మిర్చి, పప్పు దినుసులు వంటి అనేక రకాల పంటలు రైతులు ఒకేసారి సాగు చేయడం, మన రాష్ట్రానికి కేటాయించిన యూరియా స్టాక్ సరఫరాలో కేంద్ర ప్రభుత్వ వైఫల్యం వంటి వివిధ కారణాలని ప్రభుత్వం చెబుతోంది. చైనా, జర్మనీ, ఇరాన్, యుమాన్ వంటి పలు దేశాల నుంచి రావాల్సిన యూరియా సరఫరా కావడం లేదు. ఏప్రిల్ నెల నుంచి కేటాయింపుల మేరకు రాష్ట్రానికి యూరియా సరఫరా కాలేదని, మొత్తం మూడు లక్షల మెట్రిక్ టన్నుల తక్కువ సరఫరా జరిగిందని మంత్రి తెలిపారు.మన దగ్గర గతంలో ఉన్న 2 లక్షల మెట్రిక్ టన్నుల స్టాక్ తో రైతులకు ఇప్పటి వరకు కొంత మేర సరఫరా చేసామని తెలిపారు.మండల స్థాయిలో స్టాక్ వివరాలు మానిటరింగ్ చేయాలని,ఎక్కడ అవసరం ఉంటే అక్కడికి యూరియా తరలించాలన్నారు. ప్రస్తుతం ప్రైవేటు డీలర్ల వద్ద 35వేల మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ అందుబాటులో ఉందని, అది సక్రమంగా విక్రయం జరగాలన్నారు. ప్రస్తుతం ఉన్న స్టాక్ పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని, పరిశ్రమలకు యూరియా డైవర్ట్ కావడానికి వీలు లేదని, రైతులు అధికంగా స్టాక్ పెట్టుకోవద్దని, అవసరం మేరకే కొనుగోలు చేసేలా అవగాహన కల్పించాలన్నారు జియో పొలిటికల్ కారణాల వల్ల దేశానికి యూరియా సరఫరా సరఫరా దెబ్బతిందని, రామగుండం ఆర్.ఎఫ్.సి.ఎల్ ప్లాంట్ లో సాంకేతిక కారణాలవల్ల ఉత్పత్తి పలుమార్లు నిలిచిపోవడం కూడా ఒక కారణమని చెబుతున్నారు.కేంద్ర ప్రభుత్వం నుంచి మనకు వచ్చే ఎరువుల సరఫరాలో 3 లక్షల మెట్రిక్ టన్నుల కోత ఉన్నప్పటికీ, గత సంవత్సరంతో పోలిస్తే నేటికి లక్ష మెట్రిక్ టన్నుల ఎరువులు అదనంగా రైతులకు సరఫరా చేశామని ప్రభుత్వం చెబుతున్నది. రాష్ట్రం నుంచి ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి కేంద్ర ప్రభుత్వంతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతూ వీలైనంత అధికంగా యూరియా తీసుకొని వచ్చేందుకు కృషి చేస్తున్నారు.వ్యవసాయం కోసం కేటాయించిన యూరియాను పారిశ్రామిక అవసరాల కోసం అక్రమంగా తరలిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం నుంచి సమాచారం ఉంది. వీటిని కట్టడి చేసే దిశలో రాష్ట్ర ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన చర్యలకు పూనుకుంది. యూరియా, ఇతర ఎరువుల లభ్యత వివరాలను కలెక్టర్లు ప్రతిరోజు పర్యవేక్షించాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, మార్క్ ఫెడ్, ప్రైవేట్ కంపెనీల వద్ద మండల స్థాయి వరకు స్టాక్ ఎంత ఉందో రెగ్యులర్ మానిటరింగ్ చేయాలని,మండలాల వారీగా సాగుకు అనుగుణంగా ఎరువుల స్టాక్ సమర్థవంతం, శాస్త్రీయంగా కేటాయింపు చేయాలని సూచించారు.

ప్రతిరోజు జిల్లాలకు ఎరువుల రేక్ స్టాక్ ఎంత వరకు రాబోతున్నాయి వంటి అంశాలను కలెక్టర్ కు ముందస్తుగా తెలియజేస్తామని కూడా తెలిపారుప్రైవేట్ ఎరువుల డీలర్ల షాపులను ఆకస్మిక తనిఖీ చేయాలన్నారు. యూరియా అవసరం ఉన్న పరిశ్రమలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం, వ్యవసాయ సంబంధిత ఎరువులను పరిశ్రమల కోసం వినియోగిస్తున్నట్లు తెలిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.జూన్, జూలై నెలల్లో అధికంగా యూరియా కొనుగోలు చేసిన బయ్యర్స్, రెగ్యులర్ గా కొనుగోలు

చేసే బయ్యర్స్ వివరాలను ట్రాక్ చేయాలని, వీరు ఎక్కడైనా యూరియా డైవర్ట్ చేస్తున్నారా అని కూడా పరిశీలించాలన్నారు. జిల్లాలలో అవకాశం ఉన్న చోట ప్రత్యామ్నాయంగా డ్రోన్ ద్వారా నానో యూరియా, డిఏపి కాంప్లెక్స్ ప్రోత్సహించాలనికూడా తెలిపారు.ఆదిలాబాద్, సూర్యాపేట, నిజామాబాద్, నారాయణ పేట వంటి సరిహద్దు జిల్లాలో ఇతర రాష్ట్రాల రైతులకు యూరియా అమ్మకుండా చూడాలని, మన స్టాక్ బ్లాక్ మార్కెట్ కాకుండా బోర్డర్ చెక్ పోస్ట్ ఏర్పాటు చేయాలని అన్నారు.

# ట్రంప్ సర్కార్ ఉక్కుపాదం..

## 6 వేల మంది విద్యార్థుల వీసాలు రద్దు




న్యూఢిల్లీ: అమెరికాలో డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం విదేశీ విద్యార్థులను రారంపాన పెడుతున్నది.నిబంధనల ఉల్లంఘన పేరుతో వారి వీసాలను అడ్డగోలుగా రద్దు చేస్తున్నది. అలా ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటివరకు 6 వేల మందికిపైగా విదేశీ విద్యార్థుల వీసాలను రద్దు చేసింది. వారిలో 4వేల మంది చట్టాల ఉల్లంఘన, డ్రంకెన్ డ్రైవ్, దాడులు, దోపిడీ లాంటి నేరాలకు పాల్పడినట్టు పేర్కొన్నది. 'హమాస్' ఉగ్రవాద సంస్థకు నిధులు సమీకరిస్తున్నందుకు ఇమిగ్రేషన్ అండ్ నేషనాలిటీ చట్టం (ఐఎన్ఏ)లోని నిబంధనల కింద మరో 200-300మంది విదేశీ విద్యార్థుల వీసాలను రద్దు చేసినట్టు అధికారులు వెల్లడించారు. ఈ సంఖ్యలు అన్ని క్యాటగిరీల్లో పెరుగు తున్న వీసా రద్దుల్లో కేవలం ఒక భాగం మాత్రమే. అమెరికాలో ఈ ఏడాది ఇప్పటివరకు అన్ని క్యాటగిరీల్లో కలిపి దాదాపు 40 వేల వీసాలు రద్దయ్యాయి. ఇవి అంతకుముందు జో బైడెన్ ప్రభుత్వ హయాంలో రద్దయిన 16 వేల వీసాల కంటే చాలా అధికం. అమెరి కా అధ్యక్షుడిగా రెండోసారి బాధ్యతలు చేపట్టాక ఉన్నత విద్యావ్య వస్థను పునర్వ్యవస్థీకరించే పనిలో పడిన ట్రంప్.. ప్రధాన విశ్వవిద్యాలయాలను దృష్టిలో పెట్టుకుని విధానపరమైన మార్పులు చేపట్టారు. కీలక విశ్వవిద్యాలయాల్లో పరిశోధనలకు కేటాయించిన నిధుల్లో భారీగా కోత విధించడంతోపాటు వర్సిటీ క్యాంపస్‌లలో ఆందోళనలకు దిగే విద్యార్థుల పట్ల కఠినంగా వ్యవహరిస్తున్నారు.

# రైల్వే ప్రయాణికులకు షాకింగ్ న్యూస్..

## ఇకపై రైళ్లలో ఎంత లగేజీ పడితే అంత తీసుకెళ్లలేరు!



ప్రయాగ్‌రాజ్: ప్రయాణికులకు కఠినమైన లగేజీ నిబంధనలు అమలు చేయడానికి రైల్వే శాఖ సిద్ధమవుతున్నది. ఇందుకోసం విమానాశ్రయాల తరహా విధానాన్ని అమలు చేయనున్నట్టు టైమ్స్ ఆఫ్ ఇండియా నివేదిక తెలిపింది. ప్రతిపాదిత నిబంధనల ప్రకారం ముఖ్యమైన రైల్వే స్టేషన్లలో ప్రయాణికులు ఎలక్ట్రానిక్ తూకపు యంత్రాల్లో తమ లగేజీ బరువును తనిఖీ చేయించుకోవాలి. నిర్ణీత బరువు కంటే ఎక్కువ లగేజీ కలిగి ఉన్నా లేదా నిర్ణీత బరువుకు లోబడి ఉన్నా.. భారీ సైజులో ఉన్న లగేజీకి అదనపు రుసుము లేదా జరిమానా చెల్లించాల్సి ఉంటుంది. ఏసీ మొదటి తరగతి ప్రయాణికులు 70 కిలోలు, ఏసీ 2టైర్ ప్రయాణికులు 50 కిలోలు, ఏసీ 3టైర్, స్లీపర్ ప్రయాణికులు 40 కిలోలు, సాధారణ తరగతి ప్రయాణికులు 35 కిలోల వరకు లగేజీ తీసుకెళ్లేందుకు అనుమతించనున్నారు. మొదట ఉత్తర మధ్య రైల్వే జోన్‌లోని ప్రముఖ రైల్వే స్టేషన్లలో ఈ నిబంధనను అమలు చేయాలని భావిస్తున్నారు. లగేజీ బరువు తనిఖీ పూర్తయ్యాకే ప్రయాణికులను ప్లాట్‌ఫామ్ మీదకు వెళ్లేందుకు అనుమతిస్తారు. మరోవైపు ఆదాయం, ప్రయాణికుల సౌకర్యం కోసం ఆధునీకరించిన స్టేషన్లలో దుస్తులు, చెప్పులు, ఎలక్ట్రానిక్స్, ప్రయాణ ఉపకరణాలు అమ్మే ప్రీమియం సింగిల్-బ్రాండ్ స్టోర్లను ప్రారంభించాలని రైల్వే శాఖ యోచిస్తున్నది.

# స్థలంలో ఇళ్లు కట్టకపోతే తిరిగి ఇచ్చేయండి

## గృహ నిర్మాణ సంస్థ నోటీసులు జారీ..

**నెల్లూరు,తెలంగాణ దిశ :** ఏపీలో వారందరికీ బ్యాడ్ న్యూస్.. డబ్బులు వెనక్కి ఇచ్చే యాలని ఏపీ గృహ నిర్మాణ సంస్థ నోటీసులు జారీ చేస్తోంది. ఇంటి పట్టాలు పొందిన తర్వాత అందులో ఇంటి నిర్మాణాలు ప్రారంభించాల్సి ఉంటుంది. ఇందుకోసం ప్రభుత్వం లబ్ధిదారులకు అడ్వాన్సులు కూడా అందించింది. అయితే అడ్వాన్స్ పొందిన తర్వాత కూడా కొంతమంది లబ్ధిదారులు ఇంటి నిర్మాణాలు ప్రారంభించలేదు. ఈ నేపథ్యంలో అలాంటి వారికి ఏపీ గృహ నిర్మాణ సంస్థ నోటీసులు జారీ చేస్తోంది. ఇంటి పనులు ప్రారంభించాలని.. కుదరకపోతే డబ్బులు వెనక్కి ఇచ్చేయాలని నోటీసులు ఇస్తోంది.ఏపీలో ఇంటి నిర్మాణాల కోసం ఇళ్ల పట్టాలు పొంది.. ఆ తర్వాత ప్రభుత్వం నుంచి అడ్వాన్సులు పొందిన లబ్ధిదారులకు అధికారులు షాక్ ఇస్తున్నారు. వీలైతే ఇంటి నిర్మాణం చేపట్టాలని.. లేకపోతే ప్రభుత్వం అందించిన అడ్వాన్స్ నగదు తిరిగి చెల్లించాలని గృహ నిర్మాణ సంస్థ అధికారులు నోటీసులు ఇస్తున్నారు. వైసీపీ ప్రభుత్వం హయాంలో పేదలకు ఇంటి నిర్మాణం కోసం పట్టాలు పంపిణీ చేశారు. పంపిణీ చేసిన స్థలాలలో వెంటనే ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. ఇందుకోసం ప్రజలకు ఒక్కో ఇంటికి రూ.10 వేలు నుంచి రూ.20 వేలు వరకూ అడ్వాన్స్ రూపంలో అందించారు. నిర్మాణాలు చేపట్టలేదు. స్థలం నచ్చకో లేదా ప్రభుత్వ సాయం తక్కువగా ఉందనే కారణంతోనో తెలియదు కానీ.. కొన్నిచోట్ల ఇళ్ల పట్టాలు పొందిన లబ్ధిదారులు ఇంటి నిర్మాణం చేపట్టలేదు.మరోవైపు ప్రస్తుత ప్రభుత్వం ఇంటి నిర్మాణం కోసం ఎస్సీ, బీసీ సామాజికవర్గాల లబ్ధిదారులకు అదనపు సాయం రూపంలో రూ.50 వేలు చెల్లిస్తోంది. అలాగే ఎస్టీ సామాజికవర్గాల వారికి రూ.75 వేలు చొప్పున అందిస్తున్నారు. ఈ సాయం పొందిన తర్వాత కొంత మంది ఇంటి నిర్మాణాలు ప్రారంభి ంచగా.. మరికొందరు మాత్రం ఎలాంటి నిర్మాణాలు చేపట్టడం లేదు. ఈనేపథ్యంలో అలాంటి వారిలో కదలిక తెచ్చేందుకు.. అలాంటి వారికి ఏపీ గృహ నిర్మాణ సంస్థ అధికారులు నోటీసులు జారీ చేస్తు న్నారు. ఇంటి నిర్మాణం ప్రారంభించాలని.. అలా వీలు కాకపోతే ప్రభుత్వం అందించిన అడ్వా న్స్ తిరిగి చెల్లించాలని నోటీసులు ఇస్తున్న పరిస్థితి. వైసీపీ ప్రభుత్వం హయాంలో ఇంటి నిర్మాణాలు ప్రారంభించి.. ఆ తర్వాత వాటిని నిలిపివేసిన కుటుంబాలకు.. తిరిగి ఇల్లు కట్టుకునేందు కు ఏపీ ప్రభుత్వం అడ్వాన్సులు అందించింది. కేంద్ర ప్రభుత్వ పథక మైన ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద అలాంటి వారికి అడ్వాన్సు లు అందించారు. అయినప్పటికీ కొంతమంది పనులు ప్రారంభించకపోవటంతో ఏపీగృహ నిర్మాణ సంస్థ అధికారులు ఈ చర్యలు తీసుకుంటున్నారు. పేదలకు పక్కా ఇళ్లు ఉండాలనేది ప్రభుత్వం ఉద్దేశమన్న గృహ నిర్మాణ సంస్థ అధికారులు.. అడ్వాన్సులు తీసుకున్న తర్వాత కూడా ఇంటి నిర్మాణాలు చేపట్టని వారికి నోటీసులు ఇస్తున్నామన్నారు. నోటీసులు అందజేసి పనులు చేపట్టాలని సూచిస్తున్నట్లు గృహ నిర్మాణ సంస్థ అధికారులు చెప్తున్నారు. ఒక వేళ.. అప్పటికీ ఇంటి నిర్మాణానికి ముందుకు రాకపోతే అలాంటి వారి నుంచి అడ్వాన్స్ నగదు రికవరీ చేయనున్నట్లు అధికారులు తెలిపారు

# డిజిటల్ విద్యాభోధనకు ఆర్థిక సాయం

**గుంటూరు,తెలంగాణ దిశ:** భిన్న ప్రతిభావంతులు, దివ్యాంగుల కోసం ఏపీ సమగ్ర శిక్షా అభియాన్ కీలక చర్యలు తీసుకుంటోంది. విభిన్న ప్రతిభావం తులకు డిజిటల్ విద్యా బోధనతో పాటుగా వారికి ఆర్థికంగా చేయూత అందిస్తున్నారు. సర్వే ద్వారా విభిన్న ప్రతిభావంతులను గుర్తించి స్థానిక ప్రభుత్వ పాఠశాలల్లో చేర్చుతున్నారు. అనంతరం స్కూలుకు వచ్చేందుకు రవాణా భత్యం చెల్లిస్తున్నారు. సహాయకులను ఏర్పాటు చేసుకుంటే సహాయకులకు కూడా భత్యం చెల్లిస్తున్నారు. దివ్యాంగులు, విభిన్న ప్రతిభావంతుల కోసం ప్రభుత్వాలు అనేక చర్యలు చేపడుతూ ఉంటాయి. వారి సాధికారత కోసం ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేస్తుంటాయి. ఈ క్రమంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విభిన్న ప్రతిభావంతుల కోసం ఏపీ సమగ్ర శిక్షా అభియాన్ ప్రత్యేక చర్యలు చేపడుతోంది. వారికి చదువు నేర్పడంతో పాటు భవిష్యత్తుకు బాటలు వేసేలా కీలక చర్యలు తీసుకుంటోంది. విభిన్న ప్రతిభావంతులను సాధారణ పాఠశాలల్లో చేర్పించడంతో పాటుగా.. వారికి ట్యాబ్‌ల ద్వారా బోధన అందిస్తున్నారు. ఈ ట్యాబ్‌లో 33 రకాల యాప్‌ల సాయంతో డిజిటల్ విద్యా బోధన చేస్తోంది. అలాగే ఆటిజంతో బాధపడుతున్న చిన్నారుల కోసం దేశంలో తొలిసారిగా ఏపీలోని పట్టణాల్లో 125 కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారు. వీటి ద్వారా ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు విద్యను అందిస్తున్నారు.మరోవైపు విభిన్న ప్రతిభావంతులను గుర్తించేందుకు సర్వే చేస్తున్నారు. సర్వేలో గుర్తించిన అనంతరం వారిని సమీపంలోని గవర్నమెంట్ స్కూళ్లల్లో నమోదు చేస్తున్నారు. అలాగే ఫిజియో థెరపీ, స్పీచ్ థెరపీలను భవిత కేంద్రాల ద్వారా అందిస్తున్నారు. ప్రత్యేకంగా ట్రైనింగ్ తీసుకున్న ఉపాధ్యాయులతో వారికి విద్యాబోధన చేయిస్తున్నారు. ఇక స్కూలుకు కూడా రాలేని చిన్నారుల కోసం ప్రతి శనివారం ఇంటి వద్దనే బోధన చేస్తున్నారు. అలాగే దివ్యాంగులైన విద్యార్థులకు రవాణా భత్యం కింద నెలకు రూ.600 అందిస్తోంది ప్రభుత్వం.

బాలికలైతే మరో 200 రూపాయలు అదనంగా రవాణా భత్యం చెల్లిస్తున్నారు. సొంతంగా స్కూలుకు రాలేని దివ్యాంగ విద్యార్థులు సహాయకులను ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సహించేందుకు సహాయకుల భత్యం కూడా అందిస్తున్నారు. అలాంటి వారికి నెలకు రూ.600 చొప్పున చెల్లిస్తున్నారు.మరోవైపు విభిన్న ప్రతిభావంతులు , ప్రత్యేక అవసరాలు గల పిల్లల చదువును ప్రోత్సహించేందుకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోందని సమగ్ర శిక్షా అభియాన్ అధికారులు చెప్తున్నారు. పాఠశాలల్లో వీరి ప్రవేశాలు పెంచేందుకు, ఆర్థిక చేయూత కూడా అందిస్తున్నట్లు చెప్తున్నారు. ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు వెల్లడిస్తున్నారు. సాధారణ పిల్లలతో పోల్చితే వీరు ఎందులోనూ తీసిపోరంటున్న అధికారులు.. ఆ నమ్మకం వారిలో కలిగించి, వారి సాధికారతకు ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్తున్నారు.

# పెరిగిన రిజిస్ట్రేషన్ల ఆదాయం



**విజయవాడ,తెలంగాణ దిశ :** ఏపీలో రియల్ ఎస్టేట్‌కు మంచి రోజులు వస్తున్నాయి. గత కొన్నేళ్లుగా స్తబ్దుగా ఉన్న రియల్ ఎస్టేట్ రంగం క్రమంగా పుం జుకుంటోందని రియల్ ఎస్టేట్ వర్గాలు చెప్తున్నాయి. గతేడాది మొదటి త్రైమాసికంతో పోలిస్తే.. ఈ ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో పెరిగిన స్టాంపులు, రిజిస్ట్రేషన్ల ఆదాయం.. రియల్ ఎస్టేట్ పుంజుకుంటోందని చెప్పడానికి సంకేతంగా చెప్తున్నారు. అమరావతితో పాటుగా ప్రభుత్వం కొత్త ప్రాజెక్టులు చేపడుతున్న ప్రాంతాల్లోనూ భూలావాదేవీలు పెరుగుతున్నాయని.. భూముల ధరలు పెరుగుతు న్నాయని చెప్తున్నారు.ఆంధ్రప్రదేశ్‌లో రియల్ ఎస్టేట్ రంగం క్రమంగా పుంజుకుంటోంది. కొన్నేళ్లుగా ఏపీలో స్తబ్దుగా ఉన్న రియల్ ఎస్టేట్ రంగం కార్యకలాపాలు క్రమంగా పెరుగుతున్నాయని నిపుణులు చెప్తున్నారు. రియల్ ఎస్టేట్ రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు కొనుగోలుదారులు ఆసక్తి చూపిస్తున్నారని.. ఈ క్రమంలోనే రాష్ట్రవ్యాప్తంగా భూ లావాదేవీలు పెరిగాయని చెప్తున్నారు. అలాగే స్టాంపులు, రిజిస్ట్రేషన్ల ద్వారా వచ్చే ఆదాయం పెరగటం కూడా ఏపీలో రియల్ ఎస్టేట్ పుంజుకుంటోందనడానికి సంకేతాలని వెల్లడిస్తున్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంతో పోలిస్తే.. 2025-26 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో ఏపీలో స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ ఆదాయం 46 శాతం పెరిగిందని లెక్కలు చెప్తున్నాయి. ఇక వృద్ధి రేటు కూడా 39 శాతంగా ఉందని.. రియల్ ఎస్టేట్ రంగం రికవరీ చెందిందనడానికి ఇదో సంకేతమని మార్కెట్ నిపుణులు చెప్తున్నారు.అమరావతిలో సుమారుగా 50 వేల కోట్ల విలువైన పనులు మొదలు కావటంతో అమరావతి నిర్మాణంపై ఇన్వెస్టర్లలో నమ్మకం పెరిగిందని తెలుస్తోంది. దీంతో అప్పటి వరకూ వేచి చూసే ధోరణిలో ఉన్న పెట్టుబడిదారులు.. రాజధానిపై ఆసక్తి చూపటం మొదలుపెట్టారు. ఈ ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికం డేటాను విశ్లేషిస్తే..కృష్ణా, గుంటూరు, పల్నాడు జిల్లాలలో భూలావాదేవీలు అధికంగా జరిగాయి. అలాగే ఆదాయం కూడా ఈ ప్రాంతాల నుంచి ఎక్కువగా సమకూరింది. దీంతో ఏపీలో రియల్ ఎస్టేట్ రంగాన్ని అమరావతి నడిపిస్తోందనే విశ్లేషణలు వస్తున్నాయి. దీంతో అమరావతితో పాటుగా.. ఆ చుట్టుపక్కల ప్రాంతాలలో భూముల ధరలకు రెక్కలొచ్చాయి.మరోవైపు 2024 ఎన్నికల ఫలితాల తర్వాత అమరావతిలో భూముల ధరలు అమాంతం పెరిగాయని రియల్టర్లు చెప్తున్నారు. రేట్లు పెరగటంతో లావాదేవీలు తగ్గిపోయాయని వివరిస్తున్నారు. అయితే అమరావతిలో భూముల ధరలు ఎక్కువగా ఉన్నప్పటికీ.. డెవలపర్లు, ఇన్వెస్టర్లు..

అందుబాటులో రేట్లు ఉండి, భవిష్యత్తులో మంచి అవకాశాలు ఉండే ప్రాంతాలను అన్వేషిస్తున్నారని చెప్తున్నారు. అమరావతి మాత్రమే కాకుండా గుంటూరు, నెల్లూరు, తిరుపతి, విశాఖపట్నం, కర్నూలు వంటి ప్రాంతాలలోనూ భూలావాదేవీలు పెరిగినట్లు చెప్తున్నారు. ప్రభుత్వం కొత్త ప్రాజెక్టులు ప్రకటించిన ప్రాంతాల్లోనూ భూములకు డిమాండ్ పెరిగిందని రియల్ ఎస్టేట్ వర్గాలు చెప్తున్నాయి.

అలాంటి గ్రామీణ ప్రాంతాలు అయినప్పటికీ కొనుగోలుదారులు ముందుకు వస్తున్నారని వెల్లడిస్తున్నాయి. విషయంలో ప్రభుత్వం నిబంధనలను సడలించడం కూడా రియల్ ఎస్టేట్ రంగానికి ఊతమిస్తోందని కొంతమంది రియల్టర్లు చెప్తున్నారు. ఇక నాలా కన్వర్షన్ ఫీజులను రద్దు చేస్తూ ఏపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే లావాదేవీలు మరింత పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

# కొత్త ఉద్యోగాల్లో మందగమనం

## ద్వితీయార్థంలో 70 శాతం తగ్గొచ్చు

## టీమ్‌లీస్ ఎడ్‌టెక్ రిపోర్ట్




న్యూఢిల్లీ: దేశంలో కొత్త ఉద్యోగ నియామకాలు అమాంతం పడిపోనున్నాయని రిపోర్టులు హెచ్చరిస్తున్నాయి. ట్రంప్ టారిఫ్‌లతో అంతర్జాతీయ వాణిజ్య అనిశ్చితులకు తోడు దేశీయంగా డిమాండ్ తగ్గడం, కృత్రిమ మేధ (ఏఐ) తదితర పరిణామాల నేపథ్యంలో ఈ ఏడాది ద్వితీయార్థంలో అభ్యర్థులకు గడ్డుకాలమేనని టీమ్‌లీస్ ఎడ్‌టెక్ కెరీర్ తన రిపోర్ట్‌లో వెల్లడించింది.

202జులై నుంచి డిసెంబర్ కాలంలో ఫ్రెషర్ల నియామకాలు ఏకంగా 70శాతం తగ్గనున్నట్లు వెల్లడించింది. జనవరి నుంచి జూన్ కాలంలోని ప్రథమార్థంతో పోల్చితే నాలుగు శాతం పాయింట్ల తగ్గుదల చోటు చేసుకోనుందని విశ్లేషించింది. మే నుంచి జులైలో నిర్వహించిన ఈ అధ్యయనంలో 1065 సంస్థల అభిప్రాయాలను సేకరించింది.

టీమ్‌లీస్ ఎడ్‌టెక్ రిపోర్ట్ వివరాలు.. నూతన నియామకాల్లో తగ్గుదలను సూచిస్తున్నప్పటికీ.. పలు రంగాల్లో మాత్రం కొంత ఆశాజనంగా ఉంది. ఇ-కామర్స్, రిటైల్, ఐటి రంగాలు డిజిటల్ రూపాంతరంతో ఆశాజనకంగా ఉన్నాయి. సాంకేతిక, సాఫ్ట్ స్కిల్స్ కలిగిన ఫ్రెషర్‌లకు అవకాశాలు దక్కొచ్చు. చిన్న సంస్థలు ఫ్రెషర్‌లను నియమించేందుకు ఎక్కువ ఆసక్తి చూపుతున్నాయి.


ఐఒటి ఇంజనీర్, క్లౌడ్ ఇంజనీర్, జూనియర్ వెబ్ డెవలపర్, కంటెంట్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ వంటి పాత్రలకు డిమాండ్ ఉంది.

అప్రంటిష్ నియామకాల్లో బెంగళూరు, చెన్నరు, పూణే నగరాలు ముందు వరుసలో ఉన్నాయి. ఇ-కామర్స్,టెక్నాలజీ స్టార్టప్‌లలో బలమైన నియామకాలకు అవకాశాలున్నాయి.

టీమ్‌లీస్ ఎడ్‌టెక్ వ్యవస్థాపకుడు శాంతను రూజ్ పేర్కొన్నారు. పెద్ద సంస్థలతో పోల్చితే చిన్న సంస్థల్లోనే ఎక్కువ నియామకాలు ఉండొచ్చన్నారు. తయారీ, ఐటి రంగాల్లో బహుళ నైపుణ్యాలు ఉన్న వారికే ఎక్కువ అవకాశాలు దక్కుతున్నాయన్నారు. అయితే ఏఐ రంగాల్లో ఉద్యోగాలు తగ్గొచ్చనే విషయాన్ని టీమ్‌లీస్ తన రిపోర్ట్‌లో స్పష్టం చేయకపోవడం గమనార్హం.

# డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన ఒక వ్యక్తి 03 రోజుల జైలు శిక్ష

**గోదావరిఖని,తెలంగాణ దిశ :** రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వరరావు ఆధ్వర్యంలో డ్రంక్‌డ్రైవ్ లో దొరికిన 4 మందిని సెకండ్ అడిషనల్ మేజిస్ట్రేట్ గోదావరిఖని, శ్రీ వెంకటేష్ దుర్వ గారి ముందు హాజరుపరుచగా 3 గురికి 9,000/- రూపాయల జరిమానా విధించారు. ఆటో డ్రైవర్ గా పనిచేస్తున్న రెండవసారి పట్టుబడిన కొల్లూరి ప్రసాద్‌కు 03 రోజుల జైలు శిక్ష విధించారు. కరీంనగర్ జిల్లా జైలుకు తరలించడం జరిగింది.




# అందుబాటులోకి సిద్ధిపేట రైల్వే స్టేషన్

**మెదక్,తెలంగాణ దిశ:** సిద్దిపేట జిల్లాలోనే కొమురవెల్లి మల్లన్న క్షేత్రం ఎంత ప్రసిద్ధి చెందిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఇక్కడ ప్రతీ సంవత్సరం పెద్ద ఎత్తున జాతరను నిర్వహిస్తారు. అది కూడా మూడు నెలల పాటు ఉంటుంది. ఈ సంవత్సరం సంక్రాంతి సమయంలో మొదలై ఉగాది వరకు నిర్వహించనున్నట్లు సమాచారం. అయితే అక్కడకు వెళ్లాలంటే ప్రస్తుతం బస్సు కనెక్టివిటీ మాత్రమే అందుబాటులో ఉండేది. ప్రస్తుతం కొమురవెల్లిలో రైల్వే స్టేషన్ ఉన్నా.. నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. దీంతో ఇక్కడ హాల్ట్ ఏర్పాటు చేయలేదు.సిద్దిపేట జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొమురవెల్లి మల్లన్న ఆలయానికి వెళ్లే భక్తులకు కేంద్ర ప్రభుత్వం ఓ శుభవార్త అందించింది. ప్రతి ఏటా మూడు నెలల పాటు జరిగే కొమురవెల్లి జాతరకు వేలాదిమంది భక్తులు దేశంలోని వివిధ ప్రాంతాల నుండి వస్తుంటారు. ఇప్పటివరకు ప్రధానంగా బస్సు రవాణాపై ఆధారపడిన భక్తులకు ఇకపై రైలు సౌకర్యం అందుబాటులోకి రానుంది. దీనికి సంబంధించి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తనఎక్స్ ఖాతాలో వివరాలు పంచుకున్నారు.కొమురవెల్లిలో నిర్మాణంలో ఉన్న కొత్త రైల్వే హాల్ట్ స్టేషన్ పనులు వేగంగా సాగుతున్నాయి. ప్రయాణికుల సౌకర్యార్థం ఈ స్టేషన్‌లో రైళ్లు త్వరలో ఆగుతాయని మంత్రి పేర్కొన్నారు. ప్రాజెక్టు పనులు 95 శాతం పూర్తయ్యాయని.. కేవలం ఐదు శాతం పనులు మాత్రమే మిగిలి ఉన్నాయని ఆయన తెలిపారు. ఇప్పటికే ప్లాట్‌ఫాం షెల్టర్, హై లెవల్ ప్లాట్‌ఫాం పనులు పూర్తయ్యాయి. ప్రస్తుతం స్టేషన్ భవనం ఆర్కిటెక్చరల్ పనులు జరుగుతున్నాయి. ఈ రైల్వే హాల్ట్ స్టేషన్ అందుబాటులోకి వస్తే, హైదరాబాద్ సహా పలు ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ప్రయాణం మరింత సులభమవుతుంది.కొమురవెల్లి రైల్వే ప్రాజెక్ట్, భక్తులకు సులభమైన రవాణా మార్గాన్ని కల్పించడమే కాకుండా.. స్థానిక రవాణా వ్యవస్థను




కూడా మెరుగుపరుస్తుంది. ఈ ప్రాజెక్టు.. ముఖ్య ఆధ్యాత్మిక కేంద్రాలను అనుసంధానించాలన్న ప్రధాని నరేంద్ర మోదీ సంకల్పాన్ని చాటి చెబుతుందని కిషన్ రెడ్డి తన పోస్టులో పేర్కొన్నారు. దేశంలోని మతపరమైన ప్రదేశాలను రైలు మార్గాలతో అనుసంధానించడం ద్వారా సాంస్కృతిక వారసత్వాన్ని ప్రోత్సహించాలన్న ప్రభుత్వ లక్ష్యానికి ఇది ఒక నిదర్శనం. త్వరలోనే ఈ హాల్ట్ స్టేషన్ అందుబాటులోకి వచ్చి.. భక్తులకు సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించనుది.ఇదిలా ఉండగా.. కొమురవెల్లి వద్ద కొత్త హాల్ట్ స్టేషన్ నిర్మాణానికి గతేడాది రైల్వే మంత్రిత్వ శాఖ అనుమతి మంజూరు చేసింది. ఇది మనోహరాబాద్- కొత్తపల్లి మార్గంలో.. లక్డారం, దుద్దెడ స్టేషన్ల మధ్య ఉంది. కేంద్రప్రభుత్వం నిర్ణయంపై సంతోషం వ్యక్తం చేస్తూ అప్పుడు కిషన్ రెడ్డి.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ లకు కృతజ్ఞతలు తెలిపారు. 'ఈ రైల్వే స్టేషన్ కొమురవెల్లి మల్లన్న భక్తులకు ప్రధాని మోదీ ప్రభుత్వం ఇచ్చిన బహుమతి.. ఇది ప్రతి సంవత్సరం జాతరను సందర్శించే లక్షలాది మంది భక్తులకు ప్రయోజనం చేకూరుస్తుంది' అని ఆయన అన్నారు.

# సినిమా..

## మెగా 157లో చిరంజీవి పాత్ర పేరు చెప్పిన అనిల్ రావిపూడి



బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్నాడు టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి. వీటిలో ఒకటి మెగా 157. అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో లేడీ సూపర్ స్టార్ నయనతార ఫీమేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ మూవీ షూటింగ్ జెట్ స్పీడ్‌లో కొనసాగుతోంది. సెకండ్ షెడ్యూల్ పూర్తయ్యే దశలో ఉంది. అయితే ఈ చిత్రానికి సంబంధించిన ఓ వార్త నెట్టింట రౌండప్ చేస్తోంది. ఇందులో చిరంజీవి పాత్ర పేరేంటో చెప్పేశాడు అనిల్ రావిపూడి. ఈ చిత్రంలో శంకర వరప్రసాద్‌గా చిరంజీవి కనిపిస్తారని ఓ టెలివిజన్ షోలో క్లారిటీ ఇచ్చాడు అనిల్ రావిపూడి. దీంతో మరి అనిల్ రావిపూడి శంకర వరప్రసాద్‌గా చిరంజీవి క్యారెక్టరైజేషన్‌ను ఎలా డిజైన్ చేశాడోనని మూవీ లవర్స్, అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. షైన్ స్క్రీన్స్ పతాకంపై సాహు గారపాటి, సుస్మిత కొణిదెల-విష్ణు ప్రసాద్ హోం బ్యానర్ గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. భీమ్స్ సిసిరోలియో ఈ చిత్రానికి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఈ మూవీని 2026 సంక్రాంతి కానుకగా విడుదల

చేయాలని ప్లాన్ చేస్తుండగా.. విడుదల తేదీపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. చిరంజీవి బింబిసార ఫేం మల్లిడి వశిష్ఠ దర్శకత్వంలో నటిస్తోన్న విశ్వంభర షూటింగ్ పూర్తి చేసుకుంది. ఈ మూవీ నుంచి ఇప్పటికే కాన్సెప్ట్ పోస్టర్ విడుదల చేయగా.. నెట్టింట హల్ చల్ చేస్తోంది. సోషియో ఫాంటసీ నేపథ్యంలో వస్తోన్న ఈ సినిమాలో త్రిష ఫీమే లీడ్ రోల్‌లో నటిస్తోంది.

## నిర్మాతలు లేకపోతే బ్రతికేది ఎలా..?

హైదరాబాద్, : ప్రస్తుతం ఇండియన్ సినిమా రేంజ్ మారిపోయింది. లో బడ్జెట్ లో సినిమాలను చేసి సూపర్ సక్సెస్ గా నిలపాలనే ఆలోచన అయితే చేయడం లేదు. ఏ స్టార్ హీరోని తీసుకున్న వందల కోట్లలో రెమ్యూనరేషన్ తీసుకుంటున్నారు. అలాగే సినిమా బడ్జెట్ కూడా భారీగా పెరిగిపోయింది. తద్వారా ప్రేక్షకుడి మీద టికెట్ రూపంలో అదనపు భారం వేసి భారీ లాభాలను ఆర్జించాలని ప్రొడ్యూసర్లు భావిస్తున్నప్పటికి అది ఎంత మాత్రం సెట్ అవ్వడం లేదు. ఇక దానికి అనుగుణంగా ప్రేక్షకులు కూడా థియేటర్ కి రావడం తగ్గించారు. ముఖ్యంగా ఒక సినిమాకి బ్లాక్ బస్టర్ టాక్ వస్తే తప్ప వాళ్ళు థియేటర్ కి వచ్చి సినిమాని చూడడం లేదు. అది కూడా ఫ్యామిలీతో రావాలంటే చాలా ఇబ్బంది పడిపోతున్నారు. దీనివల్ల ప్రొడ్యూసర్లకి విపరీతమైన నష్టాలైతే వస్తున్నాయి. మరి ఈ నష్టాలకు కారణం ఎవరు ఈ నష్టాలను పూడ్చేది ఎవరు? నిజానికి ఒక సినిమా సక్సెస్ అయితే థియేట్రికల్ రైట్స్ రూపంలో గానీ, సాటిలైట్ రైట్స్ లో గాని, ఓటిటి ప్లాట్ఫామ్స్ ద్వారా గాని ప్రొడ్యూసర్లు కొంతవరకు లాభాలను సంపాదిస్తారు. కానీ సినిమాలు ఫ్లాప్ అయితే మాత్రం ప్రొడ్యూసర్లకి వందల కోట్లలో నష్టాలు వచ్చి పడుతున్నాయి. మరి దీనికి కారణం ఏంటి ఒక సినిమా ఫ్లాప్ అవ్వడానికి ముఖ్య కారణం ఎవరు అనీ ధోరణిలోనే ఇప్పుడు చాలా రకాల చర్చలైతే జరుగుతున్నాయి. నిజానికి దర్శకుడు ఒక సినిమాని ప్రాణం పెట్టి తీసినప్పుడే ఆ సినిమా సూపర్ సక్సెస్ ని సాధిస్తుంది?లేకపోతే మాత్రం ఎవరు ఎలాంటి నటనను కనబరిచిన కూడా ఆ సినిమా సక్సెస్ అయితే సాధించదు. కాబట్టి సినిమా ఫెయిల్యూర్ కి మూల కారణం దర్శకుడవుతాడు. ఆ సినిమా సక్సెస్ కి అతనే కారణం అవుతాడు, అలాగే ఫెయిల్యూర్ వచ్చినప్పుడు కూడా తనే బాధ్యత వహించాల్సి ఉంటుంది? అందువల్ల మంచి కథలతో సినిమాలను చేసి సూపర్




సక్సెస్ ని సాధిస్తే బాగుంటుంది.అంతే తప్ప నాసిరకం కథలతో సినిమాలను చేసి ప్రొడ్యూసర్లకు విపరీతమైన నష్టాలను తెచ్చి పెడితే వాళ్లు వాటిని రికవరీ చేసుకోలేక అమ్ముకోవాల్సిన పరిస్థితి అయితే ఏర్పడవచ్చు? ఇక ప్రస్తుతం ప్రొడ్యూసర్ నాగ వంశీ పరిస్థితి కూడా అలాగే తయారైంది. కింగ్డమ్ సినిమాతో 60 కోట్ల నష్టాన్ని చవిచూసిన ఆయన 'వార్ 2' సినిమాని తెలుగులో రిలీజ్ చేసి దాదాపు 50 కోట్ల నష్టాన్ని చవిచూడాల్సిన పరిస్థితి ఏర్పడింది.

మొత్తానికైతే 100 కోట్లకి పైన నష్టం వచ్చిందిఇక తన బ్యానర్ నుంచి రాబోయే సినిమాలతో సూపర్ సక్సెస్ ని సాధించి ఆ నష్టాన్ని భర్తీ చేసుకోవాలనే ప్రయత్నం చేస్తున్నప్పటికి అది ఎంతవరకు సక్సెస్ అవుతోంది అనేది చెప్పలేని పరిస్థితి కాబట్టి ప్రొడక్షన్ ఖర్చులను తగ్గించి హీరోల రెమ్యూనరేషన్ ను తగ్గించి టికెట్ రేట్ తగ్గించినప్పుడే ప్రేక్షకులు థియేటర్ కి వస్తారు. అలాంటి రోజులు వచ్చినప్పుడే ప్రొడ్యూసర్లు నష్టాల బాట నుంచి లాభాల బాట పడతారని చెప్పడంలో ఎంత మాత్రం అతిశయోక్తి లేదు?

## 30కి పైగా సినిమాలతో రాని క్రేజ్ .. 'కూలీ'తో వచ్చిందే!



సరైన సినిమా .. సరైన పాత్ర పడితే, అందరూ ఆ ఆర్టిస్ట్ గురించి మాట్లాడుకోవడానికి ఎంతో సమయం పట్టదని చెప్పచ్చు. సినిమా ఆర్టిస్టులంతా అలాంటి ఒక సమయం కోసం ఎంతకాలమైనా వెయిట్ చేస్తూ ఉంటారు. అలాంటి ఒక సమయం ఇప్పుడు 'కూలీ' సినిమాతో 'రచిత రామ్' తలుపు తట్టిందనే చెప్పాలి. ఎందుకంటే ఈ సినిమా చూసిన వాళ్లంతా ఆమె గురించే మాట్లాడుకుంటున్నారు. అలా అని చెప్పి ఆమె ఈ సినిమాలో చేసింది కీలకమైన రోల్ కాదు .. చాలా చిన్న రోల్. రచిత రామ్ 2013లోనే 'బుల్బుల్' అనే సినిమాతో హీరోయిన్ గా కన్నడ ఇండస్ట్రీలో అడుగుపెట్టింది. అప్పటి నుంచి ఆమె అక్కడి స్టార్ హీరోలతో వరుస సినిమాలు చేస్తూ వెళుతోంది. చిరంజీవి మాజీ అల్లుడు కల్యాణ్ దేవ్ జోడీగా 'సూపర్ మచ్చి'తో తెలుగు తెరకి కూడా పరిచయమైంది. అయితే ఆసినిమా ఫ్లాప్ కావడం వలన ఆమెను గురించి ఎవరూ పెద్దగా పట్టించుకోలేదు. అలా తన కెరియర్ లో ఇంతవరకూ ఆమె 30సినిమాలకు పైగా చేసింది. కానీ 'కూలీ' సినిమా ఆమెను గురించి అందరూ మాట్లాడుకు నేలా చేసింది. ఈ సినిమాలో ఆమె సౌబిన్ షాహిర్ సరసన కనిపిస్తుం ది. సైమన్ కొడుకుని వలలో వేసుకునే పాత్రలో నటించింది. నెగెటివ్ షేడ్స్ కలిగిన ఈ పాత్రలో ఆమె నటన అదుర్స్ అనిపించే స్థాయిలో ఉంటుంది. తెరపై కనిపించేది కొంతసేపే అయినా, ఆమె ప్రేక్షకులను ప్రభావితం చేయగలిగింది. ఈ సినిమా చూసిన తరువాత ఆమెను గురించి సెర్చ్ చేసినవారు ఎక్కువ. రజనీ..నాగ్ ..ఉపేంద్ర .. ఆమీర్ ఖాన్‌సౌబిన్ షాహిర్ వంటి స్టార్స్ ఉన్న ఈ సినిమాలో, ఆడియన్స్ ను తనవైపు తిప్పుకోవడం అంటే అంత తేలికైన విషయమేం కాదు. అలాంటి ఒక రేర్ ఫీట్ ను రచిత రామ్ సాధించిందని చెప్పచ్చు.



## ఎన్టీఆర్ క్రేజ్ పనిచేయలేదా?.. బాక్సాఫీస్ వద్ద చతికిలపడ్డ 'వార్2' వసూళ్లు!





బాలీవుడ్ స్టార్ హృతిక్ రోషన్, యంగ్ టైగర్ ఎన్టీఆర్ కలిసి నటించిన భారీ యాక్షన్ చిత్రం 'వార్ 2' బాక్సాఫీస్ వద్ద అంచనాలను అందుకోవడంలో తడబడుతోంది. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ సినిమాకు మిశ్రమ స్పందన రావడంతో కలెక్షన్లపై ఆ ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. తొలి ఐదు రోజుల్లో ఈ చిత్రం దేశవ్యాప్తంగా అన్ని భాషల్లో కలిపి రూ. 183.25 కోట్లు మాత్రమే వసూలు చేసి, ట్రేడ్ వర్గాలను నిరాశపరిచింది.

ప్రముఖ ట్రేడ్ వెబ్‌సైట్ సాక్‌నిల్క్ అందించిన సమాచారం ప్రకారం ఈ సినిమా సోమవారం అన్ని భాషల్లో కేవలం రూ. 8.50 కోట్లు మాత్రమే రాబట్టింది. ఆదివారం రూ. 32.15 కోట్లు వసూలు చేసిన చిత్రం ఒక్క రోజు వ్యవధిలోనే ఇంత భారీగా పడిపోవడం గమనార్హం. సినిమాకు మొదట్లో తెలుగు వెర్షన్ నుంచి మంచి వసూళ్లు వచ్చినప్పటికీ, వారాంతానికి వచ్చేసరికి తెలుగు రాష్ట్రాల్లో కలెక్షన్లు గణనీయంగా తగ్గినట్లు నివేదికలు చెబుతున్నాయి. ఈ సినిమా విడుదల రోజున హిందీలో రూ. 44.5 కోట్లు సాధించగా, శనివారం నాటికి అది రూ. 26 కోట్లకు పడిపోయింది.

రూ. 400 కోట్ల భారీ బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ చిత్రంతో ఎన్టీఆర్ బాలీవుడ్‌లోకి అడుగుపెట్టాడు. అయితే, ఈ సినిమాకు రజనీకాంత్ నటించిన 'కూలీ' నుంచి గట్టి పోటీ ఎదురవుతోంది. అంతేకాకుండా వైఆర్‌ఎఫ్ స్పై యూనివర్స్‌లోనే ఇది 'అత్యంత బలహీనమైన చిత్రం' అంటూ సోషల్ మీడియాలో కొందరు విమర్శిస్తుండటం కూడా వసూళ్లపై ప్రభావం చూపుతున్నట్లు తెలుస్తోంది.

ఈ ఏడాది హిందీలో విక్కీ కౌశల్ 'ఛావా' తర్వాత రెండో అతిపెద్ద ఓపెనర్‌గా నిలిచినప్పటికీ, 'వార్ 2' ఆ జోరును కొనసాగించలేక పోయింది. అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహించిన ఈ యాక్షన్ థ్రిల్లర్‌లో కియారా అద్వానీ కీలక పాత్రలో నటించారు. యశ్‌రాజ్ ఫిలింస్ నిర్మించిన ఈ చిత్రం 2019లో వచ్చిన బ్లాక్‌బస్టర్ 'వార్'కు సీక్వెల్‌గా ప్రేక్షకుల ముందుకు వచ్చింది.

## సోషల్ మీడియాపై ఐశ్వర్య రాయ్ ఆసక్తికర వ్యాఖ్యలు!



ప్రముఖ నటి ఐశ్వర్య రాయ్ సోషల్ మీడియా వినియోగంపై కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుత సమాజంలో సామాజిక మాధ్యమాల ప్రభావం మితిమీరిపోతోందని, గుర్తింపు కోసం దానిపై ఆధారపడటం సరైన పద్ధతి కాదని ఆమె హితవు పలికారు. ప్రజలు ఆత్మవిశ్వాసం కోసం సోషల్ మీడియా వైపు చూడటం తనను ఆందోళనకు గురిచేస్తోందని అన్నారు. ఈ సందర్భంగా ఐశ్వర్య మాట్లాడుతూ, "సోషల్ మీడియాలో వచ్చే లైకులు, కామెంట్లు, షేర్ల ఆధారంగా మన విలువను అంచనా వేసుకోకూడదు. నిజమైన గుర్తింపు మనలోనే ఉంటుంది తప్ప, ఆన్‌లైన్ వేదికల్లో వెతికితే దొరకదు. సామాజిక మాధ్యమాలు, సమాజం నుంచి వచ్చే ఒత్తిడి రెండూ ఒకటే. ఆత్మగౌరవం కోసం అక్కడ వెతకడం వృథా ప్రయాస" అని స్పష్టం చేశారు. ఒక తల్లిగా ఈ ధోరణి తనను తీవ్రంగా కలవరపెడుతోందని ఐశ్వర్య తన ఆవేదనను పంచుకున్నారు.

"ఈ రోజుల్లో వయసుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ సోషల్ మీడియాకు బానిసలుగా మారుతున్నారు. ఈ వ్యసనం నుంచి బయటపడాల్సిన అవసరం ఎంతైనా ఉంది" అని ఆమె పేర్కొన్నారు. ఐశ్వర్య చేసిన ఈ వ్యాఖ్యలను నెటిజన్లు ప్రశంసిస్తున్నారు.

## కమల్ హాసన్ సినిమా ఫెయిల్యూర్ పై శృతిహాసన్ స్పందన

ఒక సినిమా విజయం, అపజయం తన తండ్రి కమల్ హాసన్‌ను ఏమాత్రం ప్రభావితం చేయలేవని హీరోయిన్ శృతి హాసన్ స్పష్టం చేశారు. బాక్సాఫీస్ వద్ద నడిచే 'నంబర్ గేమ్' అనేది ఆయనకు సంబంధించిన విషయం కాదని, అది నవతరం ధనవంతుల సమస్య అని ఆమె ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం రజనీకాంత్‌తో కలిసి ఆమె నటించిన 'కూలీ' చిత్రం ఘన విజయం సాధించిన నేపథ్యంలో, తాజా ఇంటర్వ్యూలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. కమల్ హాసన్, దిగ్గజ దర్శకుడు మణిరత్నం కాంబినేషన్‌లో వచ్చిన 'థగ్ లైఫ్' చిత్రం బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో రాణించలేకపోయింది. ఈ నేపథ్యంలో, 'థగ్ లైఫ్' వైఫల్యం మీ నాన్నపై ప్రభావం చూపుతుందా? అని అడిగిన ప్రశ్నకు శృతి హాసన్ తనదైన శైలిలో బదులిచ్చారు. "పదేళ్ల క్రితం ఈ నంబర్ల గురించి ఎవరూ చర్చించేవారు కాదు. సినిమా కోసం అవసరమైతే సొంత డబ్బును కూడా వెచ్చించే తరం నుంచి నాన్నగారు వచ్చారు. కాబట్టి ఇప్పుడు జనాలు వేసే ఈ కలెక్షన్ల లెక్కలు ఆయన్ని ఏమాత్రం కదిలించలేవు" అని ఆమె వివరించారు.అనంతరం, మీపై మీ తండ్రి ప్రభావం ఎంతవరకు ఉంటుందని అడగ్గా, శృతి హాసన్ ఎంతో పరిణతితో సమాధానమిచ్చారు.

"అవును, ఆయన ప్రభావం నాపై ఎప్పుడూ ఉంటుంది.

కానీ ఆయన నాలోని వెలుగును కప్పి ఉంచే నీడ కాదు, నా జీవితంలో నీడను సృష్టించే సూర్యుడి లాంటి వారు" అని ఆమె పేర్కొన్నారు. తండ్రి గురించి శృతి హాసన్ చేసిన ఈ వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఆమె తన తండ్రికి అండగా నిలిచిన తీరుపై పలువురు ప్రశంసలు కురిపిస్తున్నారు.

Published, printed and Owned by Merugu Chandra Mohan Printed at Sahaja publications, H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana.
Published from H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana. rni. no: TELTEL/2023/88215